ప్రజాశక్తి

సోమవారం 19 ఆగస్టు 2024

8 పేజీలు

విశాఖపట్నం

అనకాపల్లి

ఎవరొచ్చినా అంతే..!

- కొనసాగుతున్న డిప్యుటేషన్లు
- గురువులకు బోధనేతర పనులు
- పాఠాలు చెప్పేవారులేక పిల్లల అవస్థలు
- గత సర్కారు దారిలోనే కూటమి ప్రభుత్వం

ఉపాధ్యాయుడు కానరాని ఓ పాఠశాల (ఫైల్‌ఫొటో)

ప్రజాశక్తి - అనకాపల్లి ప్రతినిధి

ప్రభుత్వ పాఠశాలల్లో పేద పిల్లలకు పాఠాలు చెప్పాల్సిన ఉపాధ్యాయులను బోధనేతర పనుల్లో ప్రభుత్వం నియమిస్తోంది. కొంతమంది ఉపాధ్యాయులు తమ సౌలభ్యం కోసం బోధనేతర పనులపై ఎక్కువ ఆసక్తి చూపుతున్నారు. ప్రభుత్వమేదైనా పిల్లలకు పాఠాలు బోధించాల్సిన ఉపాధ్యాయులను బోధనేతర పనులకు డిప్యుటేషన్‌పై నియమించకూడదన్న నియమాన్ని పాటించడంలేదు. ఉమ్మడి విశాఖపట్నం జిల్లాల్లోని ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలలు మొదలుకొని ఉన్నత పాఠశాలల్లోని సబ్జెక్టు టీచర్ల వరకు తాము పనిచేయాల్సిన దూర ప్రాంతానికి వెళ్లకుండా నివాస చోటుకు దగ్గరగా, తనకు నచ్చిన చోట పనిచేయడానికి తమ పలుకుబడి, పరపతిని ఉపయోగించుకుంటున్నారు. ఈ నేపథ్యంలో పిల్లలకు పాఠాలు చెప్పి మంచి పౌరులుగా తీర్చిదిద్దాల్సిన గురువులను డిప్యుటేషన్‌పై బోధనేతర పనుల్లో ప్రభుత్వం నియమించి పిల్లలకు అన్యాయం చేస్తోందన్న విమర్శలు వినిపిస్తున్నాయి. విద్యా సంబంధిత కార్యాలయాల్లోని ఖాళీలను అర్హత కలిగిన ఇతరులతో భర్తీచేయకుండా పాఠాలు చెప్పాల్సిన ఉపాధ్యాయులకు డిప్యుటేషన్‌పై విద్యా సంబంధిత కార్యాలయాల్లో బోధనేతర పనులను ప్రభుత్వం అప్పగిస్తోంది. దీంతో పలువురు ఉపాధ్యాయులు బోధనకు దూరమవుతున్నారు. ఎస్‌జిటి, స్కూల్ అసిస్టెంట్లు 22 మందిని భీమిలిలోని కమాండ్ కంట్రోల్ రూమ్‌లో నియమిస్తూ గత ప్రభుత్వం 2023 జూన్ 20న జారీచేసిన ఉత్తర్వులను ఈ ప్రభుత్వం కొనసాగించడం విమర్శలకు తావిస్తోంది. బోధనకు ప్రాధాన్యత ఇస్తామన్న కూటమి ప్రభుత్వం బోధనేతర బాధ్యతల్లోవున్న ఉపాధ్యాయులను వెనక్కు రప్పించి బోధన పనులు అప్పగించడానికి చొరవ చూపడంలేదు.

సమగ్ర శిక్షా అభియాన్, డిఇఒ కార్యాలయం, కమాండ్ కంట్రోల్ రూమ్‌లో డిప్యుటేషన్‌పై వివిధ స్థాయిల్లో పలువురు బోధనేతర పనులు చేస్తున్నారు. మునగపాక మండలం పాటిపల్లి మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ కమాండ్ కంట్రోల్ రూమ్‌లో డిప్యుటేషన్‌పై బోధనేతర పనిచేస్తున్నారు. ఎస్.రాయవరం, రాంబిల్లి మండలాల్లో పనిచేస్తున్న ఇద్దరు ఉపాధ్యాయులు అనకాపల్లి ఎస్‌ఎస్‌ఎ కార్యాలయంలో పనిచేస్తున్నారు. చోడవరం ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయుడు దాదాపు ఐదేళ్లుగా విశాఖపట్నం డిఇఒ కార్యాలయంలో పనిచేస్తున్నారు. పద్మనాభం మండలంలోని ఓ ఉపాధ్యాయుడు విశాఖపట్నం డిస్ట్రిక్ట్ కామన్ ఎగ్జామినేషన్ బోర్డులో సుమారు నాలుగేళ్లుగా పనిచేస్తున్నారు. ఆయనపై మిగతా 2లో..

వార్తలు 8లో..

ఆర్‌కె బీచ్ రోడ్డులో నిరసన ర్యాలీ చేపట్టిన వైద్య విద్యార్థులు

అకృత్యంపై ఆగ్రహం

జూనియర్ వైద్యురాలిపై హత్యాచారాన్ని ఖండిస్తూ కొనసాగిన నిరసనలు

ఆంధ్రా మెడికల్ కాలేజీ ఎదుట ఆందోళన చేపట్టిన జూనియర్ డాక్టర్లు

హైకోర్టు, ఎమ్మెల్యే ఆదేశాలను పట్టించుకోరా ?

▶ వార్త 6లో..

మానవ మనుగడకు హాని కలిగించే మైనింగ్ వద్దు

▶ వార్త మెయిన్‌లో..

కొత్త పింఛన్లకు ఎదురుచూపు

▶ వార్త 3లో..

పలువురు డిఎస్‌పిలు బదిలీ

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : ఉమ్మడి విశాఖపట్నం జిల్లాలోని పలువురు డిఎస్‌పిలను బదిలీ చేస్తూ డిజిపి సిహెచ్.ద్వారకా తిరుమలరావు ఆదివారం ఉత్తర్వులు జారీ చేశారు. ఆ మేరకు విశాఖపట్నం ఉమెన్ పోలీస్ స్టేషన్ డిఎస్‌పిగా పనిచేస్తున్న సిహెచ్.వివేకానందను శ్రీకాకుళం స్పెషల్ సబ్ డివిజన్‌కు, విశాఖపట్నం నార్త్ ఎసిపిగా పనిచేస్తున్న బి.సునీల్‌ను విజయవాడలోని కేంద్ర కార్యాలయానికి, శ్రీకాకుళం స్పెషల్ బ్రాంచి డిఎస్‌పిగా పనిచేస్తున్న ఎ.త్రినాథరావును విశాఖపట్నం రైల్వే పోలీస్ విభాగానికి, విశాఖపట్నం రైల్వే పోలీస్ విభాగంలో పనిచేస్తున్న బి.మోహన్‌రావును కాకినాడలోని మూడో బెటాలియన్ ఎపిఎస్‌పికి, ఇంటిలిజెంట్ డిఎస్‌పిగా పనిచేస్తున్న ఎం.శ్రావణిని అనకాపల్లి సబ్ మిగతా 2లో..

భద్రతా పనులతో రైళ్ల దారి మళ్లింపు

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : విజయవాడ డివిజన్‌లో భద్రతా పనుల కారణంగా పలు రైళ్లను దారి మళ్లించినట్టు ఈస్ట్ కోస్ట్ రైల్వే వాల్తేరు డివిజన్ సీనియర్ డివిజనల్ కమర్షియల్ మేనేజర్ కె.సందీప్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆ మేరకు 22643 ఎర్నాకుళం - పాట్నా సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ రైలు సెప్టెంబర్ 2, 9, 16, 23 తేదీల్లోనూ, 12509 ఎస్ఎంవి బెంగళూరు - గౌహతి సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ సెప్టెంబర్ 4, 6, 11, 13, 18, 20, 25, 27 తేదీల్లోనూ, 11019 సిఎస్‌టి ముంబయి - భువనేశ్వర్ కోణార్క్ ఎక్స్‌ప్రెస్ సెప్టెంబర్ 2, 4, 6, 7, 9, 11, 13, 14, 16, 18, 20, 21, 23, 25, 27, 29 తేదీల్లోనూ సాధారణ మార్గమైన ఏలూరు, తాడేపల్లిగూడెం మిగతా 2లో..

ప్రమాదాల నివారణకు పటిష్ట చర్యలు

- ఫార్మా కంపెనీలపై ప్రత్యేక దృష్టి
- విద్యాలయాలు, ఆసుపత్రులు, పరిశ్రమల్లో అవగాహనా కార్యక్రమాలు
- అనకాపల్లి జిల్లా అగ్నిమాపక శాఖాధికారి రుత్తల వెంకటరమణ

ప్రజాశక్తి - అనకాపల్లి

జిల్లాలో ప్రమాదాల నివారణకు పటిష్ట చర్యలు చేపడుతున్నామని, విద్యాలయాలు, ఆసుపత్రులు, పరిశ్రమల్లో అవగాహనా కార్యక్రమాలను ముమ్మరం చేశామని అనకాపల్లి జిల్లా అగ్నిమాపక శాఖ అధికారి రుత్తల వెంకటరమణ తెలిపారు. జిల్లాలో అగ్నిమాపక శాఖ చేపడుతున్న చర్యలు, ప్రమాదాల సమయంలో అనుసరిస్తున్న పద్ధతులను ఆయన 'ప్రజాశక్తి'కి వెల్లడించారు. ఆ వివరాలు ఆయన మాటల్లోనే..

జిల్లాలో ఎక్కడెక్కడ అగ్నిమాపక కేంద్రాలున్నాయి ?

అనకాపల్లి, నర్సీపట్నం డివిజన్లలో ప్రభుత్వ పరిధిలో ఆరు (అనకాపల్లి, సబ్బవరం, యలమంచిలి, నర్సీపట్నం, మాడుగుల, చోడవరం), అవుట్‌సోర్సింగ్‌లో రెండు (రావికమతం, నక్కపల్లి) కేంద్రాలు ఉన్నాయి.

కేంద్రాలు సరిపోతున్నాయా ?

అనకాపల్లి జిల్లాగా ఏర్పడిన తరువాత ప్రస్తుతం అన్ని కేంద్రాలు సింగిల్ యూనిట్స్‌గా పని చేస్తున్నాయి. ఇక్కడ ఫార్మా కంపెనీలు, ఇతర పరిశ్రమలు ఉన్న

నేపథ్యంలో అనకాపల్లి, నర్సీపట్నం కేంద్రాలను మరింత అభివృద్ధి చేయాల్సి ఉంది.

సిబ్బంది ఎంతమంది ఉన్నారు ?

129 మంది సిబ్బంది ఉన్నారు. వీరిలో జిల్లా అగ్నిమాపక అధికారి, సూపర్‌వైజర్, డేటా ఎంట్రీ ఆపరేటర్, ఆరుగురు స్టేషన్ ఆఫీసర్లు, 18 మంది లీడింగ్ ఫైర్‌మ్యాన్లు, 12 మంది డ్రైవర్ ఆపరేటర్లు, 21 ఫైర్ మ్యాన్లు, 36 మంది మిగతా 2లో..

మొదటి పేజీ తరువాయి..

ఎవరొచ్చినా అంతే..!

ఉపాధ్యాయ సంఘాలు ఫిర్యాదుచేయడంతో అతిథిలా అప్పుడప్పుడూ స్కూల్‌కు వెళ్తున్నారు. డిఇఒ కార్యాలయంలో ఎక్కువ రోజులు గడుపుతున్నారు. డిప్యుటేషన్‌పై ఉపాధ్యాయులు వెళ్లిన పాఠశాలల్లో ఉన్న ఉపాధ్యాయులు సర్దుబాటు చేసుకొని పాఠాలు బోధిస్తున్నా, ఉపాధ్యాయుల కొరత వున్న పాఠశాలల్లో పాఠాలు బోధించేవారు లేక పిల్లలు అవస్థలుపడుతున్నారు.

భీమిలి కమాండ్ కంట్రోల్ రూమ్‌లో ఏజెన్సీలోని చింతపల్లి మండలం కృష్ణాపురం ప్రాథమికోన్నత పాఠశాల, మెరకులు, లక్ష్మీపురం ప్రాథమిక పాఠశాల, డుంబ్రిగుడ మండలం లైగండ, జోడిగుడ ప్రాథమిక పాఠశాల, కోటవురట్ల మండలం పాములవాక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, పరవాడ మండలం పినమడక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, పెదమడక ప్రాథమిక పాఠశాల, భీమిలి మండలం కాపులుప్పాడ, కె.దిబ్బిడిపాలెం ప్రాథమికోన్నత పాఠశాల, ఆనందపురం మండలం పాలవలస ప్రాథమికోన్నత పాఠశాల, వేములవలస ప్రాథమిక పాఠశాల, అనకాపల్లి మండలం కె.కొప్పాక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మెట్టపాలెం ప్రాథమిక పాఠశాల, రాంబిల్లి మండలం వెల్చురు ప్రాథమిక పాఠశాల, మాకవరపాలెం మండలం వెంకయ్యపాలెం ప్రాథమిక పాఠశాల, జివిఎంసిలోని చెంగలరావుపేట జివిఎంసి ప్రాథమిక పాఠశాల, నక్కపల్లి మండలం రాజయ్యపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ఎస్.రాయవరం మండలం సోముదేవపల్లి ప్రాథమికోన్నత పాఠశాల, నాతవరం మండలం ఎన్‌డి సైట్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల, పెందుర్తి మండలం రాంపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు డిప్యుటేషన్‌పై కొనసాగుతున్నారు. విద్యాశాఖ ఉన్నతాధికారుల ఉత్తర్వులను కాదని డిప్యుటేషన్లను రద్దుచేసి బోధన పనులు అప్పగించలేమని విద్యాశాఖాధికారులు చెబుతున్నారు.

ప్రమాదాల నివారణకు పటిష్ట చర్యలు

హోంగార్డులు ఉన్నారు.

జిల్లా ఏర్పడిన తర్వాత సంభవించిన అగ్ని ప్రమాదాలు, ఆస్తి నష్టం ఎంత ?

రెండు లక్షల రూపాయలలోపు ఆస్తి నష్టమైతే చిన్న ప్రమాదాలు, రెండు నుంచి పది లక్షల రూపాయలైతే మధ్యస్థ ప్రమాదాలు, 10 లక్షలపైన ఆస్తి నష్టం జరిగితే మేజర్ ప్రమాదాలుగా గుర్తిస్తాం. అనకాపల్లి జిల్లాగా ఏర్పడిన తర్వాత 2022 -23లో 592, 2023- 24లో 418, 2024- 25లో 205 కేసులు నమోదు అయ్యాయి. వీటిలో రెస్క్యూ 87, మేజర్ 12, మీడియం 89, స్మాల్ 1215 కేసులు నమోదు కాగా మొత్తం ఆస్తి నష్టం 37 కోట్లా 97 లక్షలా 95 వేలా 300 జరిగింది.

అలాగే 103 కోట్లా 21 లక్షలా 66 వేలా 500 రూపాయల ఆస్తులను కాపాడగలిగాం. 2022- 23లో 6, 2023 -24లో 3, 2024 -25లో 20 పశువులు ప్రమాదాల్లో చనిపోయాయి. 35 పశువులను రక్షించగలిగాం. అలాగే ఈ మూడేళ్లలో 62 మంది చనిపోగా 12 మందిని రక్షించగలిగాం.

ఫార్మాలో మేజర్ యాక్సిడెంట్ల గురించి తెలియజేస్తారా ?

పరవాడ సెజ్‌లో 82 ఫార్మా పరిశ్రమలు ఉన్నాయి. లఘు పరిశ్రమలు కూడా నడుస్తున్నాయి. ప్రధానంగా 2023 జూన్ 30న సాహితీ ఫార్మా కంపెనీలో జరిగిన ప్రమాదంలో ఆరుగురు, ఈ ఏడాది జులై 17న వసంత కంపెనీలో జరిగిన ప్రమాదంలో ఒకరు చనిపోయారు.

ప్రమాదాలపై ప్రజలను ఏ విధంగా చైతన్య పరుస్తున్నారు ?

ఫార్మా సెజ్‌లో కొత్త పరిశ్రమలకు ఎన్‌ఒసి అప్లై చేసి రిపోర్టు చేస్తాం. అలాగే ఫైర్ సేఫ్టీ ఎక్విప్మెంట్ వర్కింగ్ కండిషన్‌లో ఉందా లేదా అన్నది పరిశీలిస్తాం. ప్రతి మూడు నెలలకు మాక్ డ్రిల్స్ నిర్వహించడం, ప్రతి ఏటా ఏప్రిల్ 14 - 20 తేదీల మధ్య అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా కరపత్రాల పంపిణీ, అవగాహన కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుంది.

పాఠశాలలు, కళాశాలల విద్యార్థులకు, ఆసుపత్రుల, పరిశ్రమలు, పెట్రోల్ బంకుల్లో వారికి అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నాం. 2019లో అనకాపల్లి జిల్లాకు నీట్‌నెస్, శానిటేషన్‌లో 'ఎ' కేటగిరీరాగా 2024 గణతంత్ర దినోత్సవంలో మూడో స్థానం వచ్చింది.

కొత్తగా అగ్నిమాపక కేంద్రాల అవసరం ఉందా ?

సబ్బవరంలో కొత్త స్టేషన్ కట్టాల్సి ఉంది. స్థలాన్ని పరిశీలించాం. అలాట్‌మెంట్ అయితే భవనం నిర్మిస్తాం.

పలువురు డిఎస్‌పిలు బదిలీ

డివిజన్‌కు, అనకాపల్లి సబ్ డివిజన్‌లో విధులు నిర్వహిస్తున్న ఎస్.అప్పలరాజును విజయవాడలోని కేంద్ర కార్యాలయానికి, అదేవిధంగా సిఐడి డిఎస్‌పిగా పనిచేస్తున్న సిహెచ్.పెంటారావును విశాఖపట్నం వుమెన్ పోలీస్ స్టేషన్‌కు, ఏలూరు డిటిసిగా పని చేస్తున్న కె.ప్రభాకర్‌ను సిటీ స్పెషల్ బ్రాంచ్ ఎసిపిగా, విశాఖపట్నం సిటీ స్పెషల్ బ్రాంచ్ ఎసిపిగా పనిచేస్తున్న ఎం.శ్రీనివాసరావును అనకాపల్లి డిటిసి డిఎస్‌పిగా, విశాఖపట్నం హార్బర్ ఎసిపిగా పనిచేస్తున్న బి.మోసెస్‌పాల్‌ను విజయవాడ కేంద్ర కార్యాలయానికి బదిలీ చేస్తున్నట్టు ఆ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

వర్షంతో ఉపశమనం

ప్రజాశక్తి -సీలేరు: సీలేరులో ఆదివారం మధ్యాహ్నం కురిసిన వర్షంతో వారపుసంతకు కొంచం ఇబ్బందులు ఏర్పడినా, ప్రజలు ఎండల తాపం నుంచి ఉపశమనం పొందారు. ఆదివారం ఉదయం నుంచి వేసవిని తలపించేలా ఎండలు కాయడంతో ప్రజలు అవస్థలు పడ్డారు. మధ్యాహ్నం ఒంటిగంట సమయంలో వాతావరణంలో ఒక్కసారిగా మార్పు వచ్చి మబ్బులతో మోస్తరు వర్షం కురిసింది.

ఆకట్టుకున్న ఫొటో ఎగ్జిబిషన్

ఫొటో ఎగ్జిబిషన్‌ను ప్రారంభిస్తున్న అతిథులు

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : ఎన్నేళ్లు గడిచినా ఫొటోలు సజీవ జ్ఞాపకాలుగా నిలవడమే కాకుండా సాక్ష్యాలుగా పదిలంగా ఉంటాయని విజయ మెడికల్ సెంటర్ అధినేత డాక్టర్ సుమన్ కలగర అన్నారు. వాల్తేర్ ఫొటోగ్రాఫిక్ సొసైటీ ఆధ్వర్యంలో ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా ఆదివారం ఆంధ్రా యూనివర్సిటీ హిందీ భవన్ సెమినార్ హాల్‌లో జరిగిన సభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఫొటోగ్రఫీ రంగంలో విప్లవాత్మకమైన మార్పులు చోటు చేసుకున్నాయని, దానికి తగ్గట్టుగా ఫొటోగ్రాఫర్లు తమ నైపుణ్యానికి మెరుగులు దిద్దుకుంటున్నారని అన్నారు. క్లబ్ అధ్యక్షులు పిఎస్. సేతు అధ్యక్షతన జరిగిన ఈ సభలో సీనియర్ ఫొటో జర్నలిస్టు సిహెచ్.సత్యనారాయణకు డాక్టర్ పల్లా రాజారావు జీవిత సాఫల్య పురస్కారం, సీనియర్ ఫొటోగ్రాఫర్ టివివి.సత్యారావు బాబ్జీకి బండి వెంకట రమణారావు జీవిత సాఫల్య పురస్కారం ప్రదానం చేశారు. కార్యక్రమంలో సొసైటీ కార్యదర్శి, సీనియర్ ఫొటో జర్నలిస్టు ఎమ్‌వి.శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ ఉత్సాహం కలిగిన ఫొటోగ్రాఫర్లకు మెళుకువలు నేర్పి అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందే విధంగా క్లబ్ పనిచేస్తోందన్నారు. కార్యక్రమంలో అంతర్జాతీయ ఫొటో అవార్డు గ్రహీత కొర్లపాటి సరస్వతిరావును, వి డెంటల్ హాస్పిటల్ డైరెక్టర్ కెఎమ్‌కె.రమేష్‌లను సత్కరించారు. తొలుత ఫొటో ఎగ్జిబిషన్‌ను డాక్టర్ సుమన్ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. చెన్నయ్, హైదరాబాద్, కాకినాడ, విశాఖపట్నంలకు చెందిన పలువురు ఆర్ట్ ఫొటోగ్రాఫర్లు తీసిన అద్భుత ఛాయాచిత్రాలను ప్రదర్శనలో ఉంచారు. రెండు రోజులపాటు జరగనున్న ఈ ప్రదర్శనను అధిక సంఖ్యలో తిలకించారు. ఈ కార్యక్రమంలో వి.వేణుగోపాల్‌రావు, బండి ప్రసాద్, అయోధ్య మురిగేష్, ఎస్. రాము పాల్గొన్నారు.

నేడు యథావిధిగా పిజిఆర్ఎస్ వినతుల స్వీకరణ

ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్ : శాసన మండలి ఎన్నికల కోడ్ ముగిసిన నేపథ్యంలో సోమవారం నుంచి కలెక్టర్ కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్) ద్వారా వినతుల స్వీకరణ కార్యక్రమం యథావిధిగా జరుగుతుందని విశాఖ జిల్లా కలెక్టర్ ఎంఎన్.హరేంధిర ప్రసాద్ తెలిపారు. ఆ రోజు ఉదయం నుంచి కలెక్టరేట్ మీటింగ్ హాలులో అన్ని విభాగాల అధికారులు అందుబాటులో ఉండి ప్రజల నుంచి సమస్యలకు సంబంధించిన వినతులు తీసుకుంటారని పేర్కొన్నారు.

అనకాపల్లి : కలెక్టరేట్‌లో సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్.) ద్వారా వినతుల స్వీకరణ కార్యక్రమం యథావిధిగా జరుగుతుందని జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్ ఓ ప్రకటనలో తెలిపారు. కలెక్టరేట్ హాలులో అన్ని విభాగాల అధికారులు అందుబాటులో ఉండాలన్నారు.

ఎంవిపి.కాలనీ : జివిఎంసి ప్రధాన కార్యాలయం సహా అన్ని జోనల్ కార్యాలయాలలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం సోమవారం ఉంటుందని మేయర్ హరి వెంకటకుమారి, జివిఎంసి కమిషనర్ పి.సంపత్ కుమార్ తెలిపారు.

భద్రతా పనులతో రైళ్ల దారి మళ్లింపు

(మొదటి పేజీ తరువాయి..)

మీదుగా కాకుండా మళ్లించిన మార్గమైన విజయవాడ - గుడివాడ - భీమవరం టౌన్ - నిడదవోలు మీదుగా ప్రయాణిస్తాయి.

13351 ధన్‌బాద్ - అలెప్పీ బొకారో ఎక్స్ ప్రెస్ సెప్టెంబర్ 2 నుంచి 29 వరకు, 18111 టాటా - యశ్వంత్‌పూర్ ఎక్స్‌ప్రెస్ సెప్టెంబర్ 5, 12, 19, 26, తేదీల్లోనూ, 12376 జసిదిహ్ - తాంబరం ఎక్స్‌ప్రెస్ సెప్టెంబర్ 4, 11, 18, 25 తేదీల్లోనూ, 22837 హతియా - ఎర్నాకుళం ఎసి ఎక్స్‌ప్రెస్ సెప్టెంబర్ 2, 9, 16, 23 తేదీల్లోనూ, 18637 హతియా - ఎస్‌ఎంవి బెంగళూరు ఎక్స్‌ప్రెస్ సెప్టెంబర్ 7, 14, 21, 28 తేదీల్లోనూ, 12835 హతియా - ఎస్‌ఎంవి బెంగళూరు ఎక్స్‌ప్రెస్ సెప్టెంబర్ 3, 8, 10, 15, 17, 22, 24, 29 తేదీల్లోనూ, 12889 టాటానగర్ - ఎస్‌ఎంవి బెంగళూరు ఎక్స్‌ప్రెస్ సెప్టెంబర్ 6, 13, 20, 27 తేదీల్లోనూ సాధారణ మార్గమైన నిదవోలు - తాడేపల్లిగూడెం - ఏలూరు మీదుగా కాకుండా మళ్లించిన మార్గమైన నిడదవోలు - భీమవరం టౌన్ - గుడివాడ - విజయవాడ మీదుగా ప్రయాణిస్తాయి. కావున ఆ రైళ్లు పైన తెలిపిన తేదీల్లో తాడేపల్లిగూడెం, ఏలూరు స్టేషన్ల మీదుగా ప్రయాణించవు.

మహారాజశ్రీ అద్దంకి ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
I.A NO: 1834/2022
IN
O.S NO: 292/2016
దేవా భక్తుని రంగారావు ......పిటిషనర్/వాది
మరియు
కోట సత్యనారాయణ మరియు ఇతరులు...
రెస్పాండెంట్స్ / ప్రతివాదులు మరియు ప్రపోజ్డ్ రెస్పాండెంట్ - 5
రెస్పాండెంట్ నెంబర్ -5
To
బెల్లం ప్రగతి భర్త వాసు, కూర్మన్న పాలెం ఆర్చిదగ్గర, దువ్వాడ రోడ్డు, విశాఖ పట్టణం, అనకాపల్లి జిల్లా.
పై నంబరు దావాలో పిటిషనర్ దాఖలు చేసిన పిటిషన్ గురించి నీకు ఏమైనా ఆక్షేపణలు యున్న యెడల మీరు స్వయముగా గాని, అద్వకేటు ద్వారా గాని తేది:11-09-2024న ఉదయం 10.30 గం.లకు కోర్టు వారి ఎదుట హాజరై నీ యొక్క ఆక్షేపణలు తెలియజేసుకొనవలసినది. లేనియెడల సదరు విషయమై నీ పరోక్షమున విచారించి తీర్మానం చేయుదురని తెలియజేయడమైనది.
అద్దంకి — జె.రామచంద్రరావు
తేది : 17-08-2024 — B.Com,. B.L
పిటిషనర్ తరపు అద్వకేటు
అద్దంకి

మహారాజశ్రీ అద్దంకి ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
I.A NO : 1835/2022
IN
O.S NO : 292/2016
దేవా భక్తుని రంగారావు ..పిటిషనర్/వాది
మరియు
కోట సత్యనారాయణ మరియు ఇతరులు...
రెస్పాండెంట్స్ / ప్రతివాదులు మరియు ప్రపోజ్డ్ రెస్పాండెంట్ - 5
రెస్పాండెంట్ నెంబర్ -5
To
బెల్లం ప్రగతి భర్త వాసు,కూర్మన్న పాలెం ఆర్చిదగ్గర, దువ్వాడ రోడ్డు, విశాఖ పట్టణం, అనకాపల్లి జిల్లా.
పై నంబరు దావాలో పిటిషనర్ దాఖలు చేసిన పిటిషన్ గురించి నీకు ఏమైనా ఆక్షేపణలు యున్న యెడల మీరు స్వయముగా గాని, అద్వకేటు ద్వారా గాని తేది 11-09-2024న ఉదయం 10.30 గం.లకు కోర్టు వారి ఎదుట హాజరై నీ యొక్క ఆక్షేపణలు తెలియజేసుకొనవలసినది. లేనియెడల సదరు విషయమై నీ పరోక్షమున విచారించి తీర్మానం చేయుదురని తెలియజేయడమైనది.
అద్దంకి — జె.రామచంద్రరావు
తేది : 17-08-2024 — B.Com,. B.L
పిటిషనర్ తరపు అద్వకేటు
అద్దంకి

మహారాజశ్రీ అద్దంకి ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
I.A NO: 1836/2022
IN
O.S NO: 292/2016
దేవా భక్తుని రంగారావు ......పిటిషనర్ / వాది
మరియు
కోట సత్యనారాయణ మరియు ఇతరులు...
రెస్పాండెంట్స్ / ప్రతివాదులు మరియు ప్రపోజ్డ్ రెస్పాండెంట్ - 5
రెస్పాండెంట్ నెంబర్ -5
To
బెల్లం ప్రగతి భర్త వాసు,
కూర్మన్న పాలెం ఆర్చిదగ్గర, దువ్వాడ రోడ్డు,
విశాఖ పట్టణం, అనకాపల్లి జిల్లా.
పై నంబరు దావాలో పిటిషనర్ దాఖలు చేసిన పిటిషన్ గురించి నీకు ఏమైనా ఆక్షేపణలు యున్న యెడల మీరు స్వయముగా గాని, అద్వకేటు ద్వారా గాని తేది 11-09-2024న ఉదయం 10.30 గం!! లకు కోర్టు వారి ఎదుట హాజరై నీ యొక్క ఆక్షేపణలు తెలియజేసుకొనవలసినది. లేనియెడల సదరు విషయమై నీపరోక్షమున విచారించి తీర్మానం చేయుదురని తెలియజేయడమైనది.
అద్దంకి — జె.రామచంద్రరావు
తేది : 17-08-2024 — B.Com,. B.L
పిటిషనర్ తరపు అద్వకేటు
అద్దంకి

IN THE HONOURABLE COURT OF 2nd ADDITIONAL SENIOR CIVIL JUDGE AT VISAKHAPATNAM
IA: 394/2024 in OS: 150/2024
Between:
Kona Rama Lakshmi, W/o Sankar Rao, R/o D no: 44-12-24/3, Santhoshi Colony, Near Santhoshi maatha temple, Thatichetlapalem, Visakhapatnam
.....Petitioner/Plaintiff
AND:
1) Ravva Surya Mani, W/o late Subba Rao, r/o plot no: 51, Durga Nagar, Kailashpuram, Visakhapatnam-4
2) Ravva Durga Prasad, S/o late Subba Rao, r/o —rest do—
3)Kayala Jaya Lakshmi, W/o Venkata Rao, r/o —rest do—
4)Cheepurupalli Naga Mani, W/o late Simhadri, r/o plot no: 111, Sraminak Nagar, Durga Kailashpuram, Saligramapuram, Visakhapatnam
5)Mylapalli Kanaka Maha Lakhsmi, W/o Jagadish, r/o —rest do—
6)Cheepurupalli Malathi, D/o late Simhadri, r/o —rest do—
7)Cheepurupalli Venkat Kalyan, S/o late Simhadri, r/o —rest do—
.....Respondents/Defendants
NOTICE BY WAY OF PAPER PUBLICATION TO R-4 to R-7
As per the orders of the Honourable court 4th to 7th of you are hereby directed to take notice in the above matter by way of substitute service and appear in person or through an Advocate on **09/09/2024 at 10:30 A.M.,** failing which you will be set Ex-parte and the matter will decided in your absence in favour of the Plaintiff.
Venkat Jai Krishna Patnaik
Advocate for Petitioner/Plaintiff
Visakhapatnam,
DT:19/08/2024

IN THE HONOURABLE COURT OF 2nd ADDITIONAL SENIOR CIVIL JUDGE AT VISAKHAPATNAM
OS: 150/2024
Between:
Kona Rama Lakshmi, W/o Sankar Rao, R/o D no: 44-12-24/3, Santhoshi Colony, Near Santhoshi maatha temple, Thatichetlapalem, Visakhapatnam
.....Petitioner/Plaintiff
AND:
1) Ravva Surya Mani, W/o late Subba Rao, r/o plot no: 51, Durga Nagar, Kailashpuram, Visakhapatnam-4
2) Ravva Durga Prasad, S/o late Subba Rao, r/o —rest do—
3)Kayala Jaya Lakshmi, W/o Venkata Rao, r/o —rest do—
4)Cheepurupalli Naga Mani, W/o late Simhadri, r/o plot no: 111, Sraminak Nagar, Durga Kailashpuram, Saligramapuram, Visakhapatnam
5)Mylapalli Kanaka Maha Lakhsmi, W/o Jagadish, r/o —rest do—
6)Cheepurupalli Malathi, D/o late Simhadri, r/o —rest do—
7)Cheepurupalli Venkat Kalyan, S/o late Simhadri, r/o —rest do—
.....Respondents/Defendants
NOTICE BY WAY OF PAPER PUBLICATION TO D-4 to D-7
As per the orders of the Honourable court 4th to 7th of you are hereby directed to take notice in the above matter by way of substitute service and appear in person or through an Advocate on **09/09/2024 at 10:30 A.M.,** failing which you will be set Ex-parte and the matter will decided in your absence in favour of the Plaintiff.
Venkat Jai Krishna Patnaik
Advocate for Petitioner/Plaintiff
Visakhapatnam,
DT:19/08/2024

IN THE HONOURABLE COURT OF THE VI ADDL. DISTRICT JUDGE AT VISAKHAPATNAM
E.P. 6/2017 in O.S.585/15
Between
Atul Kumar Jena **...D.Hr./Plaintiff**
And
K. Adilakshmi and 2 others
...J.Drs./Defts.
NOTICE BY ORDER
To
1.Komma Adilakshmi w/o Late Ramakrishna Rao garu Flat No.408, 58-15-144/69, Sri Gajanana Fort, Shanti Nagar, NAD Kotha Road Visakhapatnam-530009
2.Komma Aruna, s/o Late Ramakrishna Rao garu Flat No.408, 58-15-144/69, Sri Gajanana Fort, Shanti Nagar, NAD Kotha Road Visakhapatnam-530009
3. Komma Vanaja Kumari, d/o Late Ramakrishna Rao garu Flat No.408, 58-15-144/69, Sri Gajanana Fort, Shanti Nagar, NAD Kotha Road Visakhapatnam-530009
You are hereby informed to appear in person or through your advocate before the above Honourable court on **30-9-2024 at 10-30 AM** and submit your objections if any in execution in the above E.P.proceedings. Else the above E.P. will be decided and ordered in your absence.
(Sd/) P.Ramakrishna
Advoate for the D.Hr.
Visakhapatnam
Dt.16-8-2024

కొత్త పింఛన్లకు ఎదురుచూపు

జివిఎంసి జోన్ -1 పరిధిలో పెండింగ్‌లో 219 దరఖాస్తులు

ప్రజాశక్తి -భీమునిపట్నం : కొత్త పింఛన్ల కోసం ఎంతో కాలంగా ఎదురు చూస్తున్న తమకు కొత్త ప్రభుత్వంలోనైనా న్యాయం జరుగుతుందన్న ఆశలో ఎంతో మంది అవ్వా తాతలు, వికలాంగులు, వితంతువులు ఎదురు చూస్తున్నారు. జివిఎంసి ఒకటో జోన్ పరిధిలో ఉన్న 21 వార్డు సచివాలయాల పరిధిలో కొత్తగా పింఛన్ల మంజూరు కోసం ఇప్పటికే 219 దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయి. ఇందులో వృద్ధాప్య పింఛన్ల కోసం 79, వితంతు 73, వికలాంగులు 25, ఒంటరి మహిళలు రెండు, గీత కార్మికులు 4, మత్స్యకారులు 36 మొత్తంగా 219 దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయి. 2023 డిసెంబర్ నాటికి ఈ మేరకు సంబంధిత దరఖాస్తులు అధికారుల వద్ద ఉన్నాయి. ఇవన్నీ పరిశీలన స్థాయిలో ఉన్నాయి. ప్రస్తుత కొత్త ప్రభుత్వంలో ఏ ప్రాతిపదికన అర్హులను గుర్తిస్తారనేది ఇప్పటికీ స్పష్టత లేదు. గత ప్రభుత్వంలో ఇంటి విస్తీర్ణం, విద్యుత్ వినియోగం లాంటి అంశాలను పరిగణనలోకి తీసుకుని అర్హులను ఎంపిక చేసేవారు. ప్రతి 6 నెలలకోసారి పింఛన్ల వివరాలు సేకరించే వారు. ప్రస్తుతం పింఛన్లు పొందుతున్న వారు, కొత్తగా పింఛన్లు పొందేందుకు ఎంత మంది అర్హులున్నారు అనే వివరాలను అధికారులు తీసుకునే వారు. ప్రతి ఏటా జనవరి, ఆగస్టు నెలల్లో ఈ విధమైన ప్రక్రియ జరిగేది. ఇదంతా గత వైసిపి ప్రభుత్వ హయంలో జరిగే ప్రక్రియ.

ప్రస్తుతం కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. ఈ ప్రభుత్వం కొత్త పింఛన్ల మంజూరులో ఎటువంటి పద్ధతులు, విధాన పరమైన నిర్ణయాలు తీసుకుంటుందో మరి. అంత వరకు వేచి చూడక తప్పదు. గత ప్రభుత్వంలో వలె విద్యుత్ వినియోగం, ఇంటి విస్తీర్ణం లాంటి కారణాలు, ఏవేవో కుంటి సాకులు చూపకుండా తమకు పింఛన్లు మంజూరు చేయాలని దరఖాస్తు చేసిన వారు కోరుతున్నారు.

ప్రస్తుతం ఉన్న పింఛన్ల వివరాలు ఇలా...

ప్రస్తుతం జివిఎంసి ఒకటో జోన్ పరిధిలో ఉన్న 1, 2, 3, 4 వార్డుల్లో గల 21 వార్డు సచివాలయాల పరిధిలో 2024 ఆగస్టు నాటికి 8,675 పింఛన్లు ఉన్నాయి. ఇందులో వృద్ధాప్య పింఛన్లు 3,728, వితంతు 2,330, వికలాంగులు 953, ఒంటరి మహిళలు 504, చేనేత కార్మికులు 164, గీత కార్మికులు 111, మత్స్యకారులు 711, అభయ హస్తం 87, దీర్ఘ కాలిక వ్యాధులతో (తలసేమియా తదితరాలు) ఉన్న వారు 37, కిడ్నీ బాధితులు 31, డప్పు కళాకారులు 13, మాజీ సైనికులు 2, చర్మ కారులు 3, ట్రాన్స్ జెండర్ 1ఉన్నారు. మొత్తంగా 8,675 మంది వివిధ రకాల పింఛన్లు పొందుతున్నారు.

భర్త చనిపోయి రెండేళ్లు...

భర్త చనిపోయి సుమారు రెండేళ్ళ అవుతుంది. పింఛను కోసం వార్డు సచివాలయం చుట్టూ కాళ్లరిగేలా తిరిగాను. దరఖాస్తు చేశాను. కరెంట్ బిల్లు ఎక్కువ వస్తుందని, అందుకే పింఛను మంజూరు కాలేదని చెబుతున్నారు. ఇదేమి అన్యాయం. కొత్త ప్రభుత్వంలోనైనా న్యాయం చేయాలని కోరుతున్నాను.

పిన్నింటి కన్నయ్యమ్మ
గ్రంథాలయం వీధి
తగరపువలస

పింఛను కోసం ఎదురు చూపు

భర్త చనిపోయి సుమారు ఏడాది అవుతుంది. నా వయస్సు సుమారు 70 ఏళ్లు. పింఛను కోసం ఎన్నో సార్లు దరఖాస్తులు పెట్టాను. ఇంకా ఇవ్వలేదు. ఇప్పుడైనా పింఛను ఇస్తారని ఆశతో ఉన్నాను. చుట్టలు తయారీ పని చేస్తున్నాను. వచ్చే రోజు కూలితో జీవిస్తున్నాను.

కానూరి సత్యవతి
రాజవీధి
తగరపువలస

ప్రభుత్వ మార్గదర్శకాలు రావాలి

ప్రభుత్వ మార్గదర్శకాల కోసం ఎదురు చూస్తున్నాం. వాటి ఆధారంగా ఇప్పటికే దరఖాస్తు చేసిన వాటిని పరిశీలించి అర్హులను ఎంపిక చేస్తాం. ప్రభుత్వ ఆదేశాలను అనుసరించి అర్హులను గుర్తిస్తాం.

వై.సంతోష్ కుమార్
ఎపిడి, యుసిడి విభాగం

నేరాలు ఘోరాలు

ఎస్‌బిఐ ఎటిఎంలో చోరీ

ప్రజాశక్తి-పెందుర్తి: జివిఎంసి 96వ వార్డు పెందుర్తి కూడలి సమీపంలో నటరాజ్ థియేటర్ పక్కన ఉన్న ఎస్‌బిఐ ఎటిఎమ్‌ను పగులగొట్టి సుమారు రూ.19 లక్షలు చోరీకి దుండగులు పాల్పడ్డారు. సమాచారం తెలుసుకున్న క్రైమ్ ఎసిపి-2 శ్యామలరావు సంఘటనా స్థలానికి వెళ్లి పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దొంగల ముఖం కనపడకుండా సీసీ కెమెరాలకు నల్ల స్ప్రే కొట్టారని, డివిఆర్ బాక్సుల కనెక్షన్ పూర్తిగా తొలగించిన పట్టుకుపోయారని తెలిపారు. క్లూస్ టీం ఆధారంగా విచారణ చేపట్టామని తెలిపారు. ఈ దొంగతనంలో నలుగురు నుంచి ఐదుగురు ఉండి ఉంటారని అంచనా వేస్తున్నామన్నారు. దొంగతనానికి పాల్పడిన వారు ఇతర రాష్ట్రాలకు చెందిన వారిగా అనుమానిస్తున్నట్లు పేర్కొన్నారు.

బీచ్‌లో గుర్తు తెలియని మృతదేహం

ప్రజాశక్తి -భీమునిపట్నం : జివిఎంసి నాలుగో వార్డు పరిధి గొల్లల తిమ్మాపురం ప్రైవేట్ రెస్టారెంట్ ఎదురుగా బీచ్ ఒడ్డున సుమారు 30 నుంచి 40 ఏళ్ల ఉన్న వ్యక్తి మృతదేహం ఆదివారం పోలీసులకు లభ్యమైంది. పోలీసుల కథనం ప్రకారం... ఆదివారం ఉదయం 6.30 గంటలకు నడకకు వెళ్తు కొమ్మాదికి చెందిన రఘురామ్‌కు గుర్తు తెలియని మృత దేహం కనబడింది. ఆయన విఆర్‌ఒకు సమాచారం అందించగా, విఆర్‌ఒ అఖిల్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. మృతుడు నల్లటి షార్ట్, ఎరుపు, నలుపు రంగు బనియన్ ధరించి ఉన్నాడు. అతని కళ్ళు గుంతలు పడి ఉన్నాయి. విఆర్‌ఒ ఫిర్యాదు మేరకు ఎస్‌ఐ పైడిరాజు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

దొంగతనాల కేసులో పాత నేరస్తుడు అరెస్ట్

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : దొంగతనాల కేసులో పాత నేరస్తుడిని పోలీసులు అరెస్టు చేశారు. ఆ కేసు వివరాలను విశాఖపట్నం క్రైమ్ డిసిపి పి.వెంకటరత్నం ఆదివారం ఉదయం విశాఖపట్నం కమిషనర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వెల్లడించారు. ఈ ఏడాది మే 25 రాత్రి కంచరపాలెం పోలీస్ స్టేషన్ పరిధిలోని మురళీనగర్‌కు చెందిన గొట్టిపాటి రఘురాం ఇంట్లో రాత్రివేళ దొంగతనం జరిగింది. గుర్తు తెలియని వ్యక్తి బీరువా తెరిచి 25 తులాల బంగారు ఆభరణాలు దొంగిలించాడు. ఆయన ఫిర్యాదు మేరకు పోలీసు ప్రత్యేక బృందాలు గాలించాయి. శీలానగర్ సమీపంలోని గవర జగ్గయ్యపాలెంలో నివసిస్తున్న బాలబోయిన రమేష్‌తోపాటు అదే ఇంటిలో అద్దెకు ఉంటున్న రఘునాథ్‌ను ఈ కేసులో అదుపులోకి తీసుకుని విచారించారు. ఈ క్రమంలో వారే దొంగతనం చేసినట్టు నిర్ధారణ అయింది. ప్రధాన నిందితుడు బాలబోయిన రమేష్ గతంలో విశాఖ నగరంతో పాటు గుంటూరు, కృష్ణా, ఒంగోలు ఏరియాలలో రాత్రిపూట తాళం వేసి ఉన్న ఇళ్లను లక్ష్యంగా చేసుకుని దొంగతనాలకు పాల్పడ్డాడు. గతంలో 13 కేసులలో జైలుకు వెళ్లి వచ్చాడు. విశాఖపట్నం కమిషనరేట్ పరిధిలోని కంచరపాలెం పోలీస్ స్టేషన్‌లో నాలుగు, ఎంవిపి పోలీస్ స్టేషన్ పరిధిలో ఐదు, త్రీ టౌన్ పోలీస్ స్టేషన్, ఎయిర్‌పోర్టు పోలీస్ స్టేషన్ పరిధిలో ఒక్కో దొంగతనం కేసులో ఆయన నిందితుడిగా ఉన్నాడు. ఆయన నుంచి రూ.7.4 లక్షల విలువగల 77 గ్రాముల బంగారం, రాయల్ ఎన్‌ఫీల్డ్ హిమాలయ ద్విచక్ర వాహనాన్ని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. దొంగతనాల అనంతరం బంగారాన్ని తెలిసిన వ్యక్తుల ద్వారా విక్రయించి ఆ డబ్బుతో గోవా వంటి విలాసవంతమైన ప్రదేశాలకు వెళ్లి రమేష్ జల్సాలు చేస్తుండేవాడు.

పోలీసుల పహారాలో భూలోకమాత పండగ

ప్రజాశక్తి -ఆనందపురం : ఆనందపురం హైస్కూల్ సమీపంలో ఉన్న భూలోకమాత అమ్మవారి పండగ పోలీసు బందోబస్తు మధ్య ప్రశాంతంగా సాగింది. ఆదివారం ఉదయం 6 గంటల నుంచి అమ్మవారికి ప్రత్యేక పూజలు, సాయంత్రం 6 గంటల నుంచి ఆనందపురం వీధుల్లో అమ్మవారి ఊరేగింపు వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఉత్సవాలలో ఎటువంటి అసాంఘిక కార్యక్రమాలు జరగకుండా ఆనందపురం సర్కిల్ ఇన్‌స్పెక్టర్ టీవీ తిరుపతిరావు ఆధ్వర్యాన ఎస్ఐ గంట్యాడ సంతోష్ బందోబస్తు నిర్వహించారు.

ఇస్కాన్‌లో పలు పోటీలు

ప్రజాశక్తి -మధురవాడ : సాగర్‌నగర్ ఇస్కాన్‌లో ఈ నెల 24 నుంచి 27వ తేదీ వరకు జరగనున్న జన్మాష్టమి వేడుకలకు సంబంధించి విశాఖ నగరానికి చెందిన విద్యార్థులకు పలు పోటీలను ఆదివారం ప్రారంభించారు. ఈ పోటీల్లో జన్మాష్టమి దైవిక స్ఫూర్తిని స్మరించుకోవడం, వైదిక సంస్కృతిని ప్రోత్సహించడం, యువతరం ప్రతిభను పెంపొందించడం లక్ష్యంగా నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. వ్యాస రచన, డ్రాయింగ్, కృష్ణ లీలలు, భగవద్గీత శ్లోక పారాయణాలు, వంట, పూల అలంకరణ, రంగోలీ తదితరాలు నిర్వహించారు. విశాఖపట్నంలోని వివిధ పాఠశాలల నుంచి సుమారు 3500 మంది విద్యార్థులు హాజరయ్యారు. విజేతలకు బహుమతులను జన్మాష్టమి వేడుకల సందర్భంగా ఇస్కాన్ ప్రెసిడెంట్ సాంబ ప్రభు, డాక్టర్ నితాయి సేవిని మాతాజీ అందజేయనున్నారు.

బిఎస్ 6పై మెకానిక్‌లకు శిక్షణ

ప్రజాశక్తి -గాజువాక : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిబంధనలకు అనుగుణంగా నూతనంగా విడుదలైన భారత్ స్టేజ్ -6 (బిఎస్ 6) ద్విచక్ర వాహనాలపై మెకానిక్‌లకు గాజువాక లయన్స్ క్లబ్‌లో ఆదివారం శిక్షణ ఇచ్చారు. టూ వీలర్ మెకానిక్‌లకు బిఎస్ 6 ట్రైనర్ టిఆర్.ఆనంద్‌బాబు శిక్షణ అందించారు. ఈ సందర్భంగా పగతి టూ వీలర్ మెకానిజం వర్కర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యదర్శి విష్ణుమూర్తి మాట్లాడుతూ, నూతనంగా విడుదలైన బిఎస్ 6 వాహనాలు నూతన సాంకేతికతతో రూపొందించబడ్డాయని, వీటిపై మెకానిక్‌లు అవగాహన కలిగి ఉండాలని చెప్పారు. ఈ వాహనాలు నూతన సాంకేతికతతో పాటు కాలుష్య నియంత్రణను కలిగి ఉంటాయని తెలిపారు. నూతన సాంకేతికతను అందిపుచ్చుకోవాలంటే ప్రతి ఒక్క మెకానిక్‌కూ శిక్షణ ఎంతో అవసరం అన్నారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షుడు జి.దామోదరరావు, ప్రతినిధులు తుంగ్లాం శ్రీను, రెడ్డిపల్లి రాజు, పి.నాయుడు, ఎస్.పైడిరాజు పాల్గొన్నారు.

జూలో వృక్షాబంధన్

భారీ వృక్షానికి రాఖీ కడుతున్న వృక్ష ప్రేమికులు

ప్రజాశక్తి - అరిలోవ : ఇందిరా గాంధీ జులాజికల్ పార్క్‌లో వృక్షా బంధన్ మహోత్సవాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. అతిపెద్ద మర్రిచెట్టుకు డిప్యూటీ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ జి.మంగమ్మ రాఖీ కట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, అతిపెద్ద వృక్షాలను రేపటి తరాలకు వారసత్వ సంపదగా అందించాలన్నారు. ప్రతి ఒక్కరినీ చైతన్య పరచడానికి తాము గ్రీన్ క్లైమేట్ టీం ఎన్‌జిఒతో కలిసి వృక్షాబంధన్ దినోత్సవం నిర్వహించామని తెలిపారు. గ్రీన్ క్లైమేట్ టీం ఎన్‌జిఒ వ్యవస్థాపక కార్యదర్శి జెవి.రత్నం మాట్లాడుతూ, 2008వ సంవత్సరం నుంచి విశాఖపట్నంలో 100 సంవత్సరాలుపైబడిన చెట్లకు రాఖీ కట్టడం ప్రారంభించామని తెలిపారు. ఈ ఏడాది దేశ వ్యాప్తంగా విద్యా సంస్థల్లో విస్తృతంగా ప్రచారం నిర్వహించడంతో 5 రాష్ట్రాల్లో వృక్షాబంధన్ కార్యక్రమం నిర్వహిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో నేషనల్ గ్రీన్ కార్ప్స్ జిల్లా కో-ఆర్డినేటర్ ఎస్.బాబూరావు, అసిస్టెంట్ క్యూరేటర్ గోపాల్‌నాయుడు, ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్లు జి.భారతి, రాజేష్, జ్యూ ఎడ్యుకేషనల్ ఆఫీసర్ దివ్య, సిఫా ట్రస్ట్ ప్రతినిధి ప్రసాదరావు, వాలంటీర్లు జె.రవితేజ, ఐ.కృష్ణకుమారి తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ సబ్‌స్టేషన్‌కు ఎఇని నియమించరా?

ప్రజాశక్తి-పద్మనాభం : పద్మనాభం విద్యుత్ సబ్ స్టేషన్ సుమారు రెండేళ్లుగా ఎఇ లేకుండానే నడుస్తోంది. ఎఇ లేకపోవడంతో చాలా పనులు నిలిచిపోతున్నాయని మండల ప్రజలు ఆందోళన చెందుతున్నారు. గతంలో ఇక్కడ పని చేసిన ఎఇ జగన్‌మోహన్‌రెడ్డిని అప్పటి ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు బదిలీ చేయించారు. తర్వాత ఎఇని నియమించడంలో మాత్రం శ్రద్ధ పెట్టలేదు.

మూడు సబ్‌స్టేషన్లు

మండలంలో పద్మనాభం, రేవిడి, బోని గ్రామాల్లో విద్యుత్ సబ్‌స్టేషన్లు ఉన్నాయి. వీటితో పాటు అదనంగా అనంతవరం గ్రామంలో కొత్తగా మరో సబ్‌స్టేషన్ మంజూరైంది. పనులు ప్రారంభం కాలేదు. వీటి ద్వారా పద్మనాభం, ఆనందపురం మండలాలకు సంబంధించిన గ్రామాలకు విద్యుత్ సరఫరా జరుగుతుంది. పద్మనాభం మండలంలోని 22 గ్రామ పంచాయతీల్లో 54 గ్రామాలకు, ఆనందపురం మండలంలోని కొన్ని పంచాయతీలకు విద్యుత్ సరఫరా అవుతుంది. మూడు సబ్‌స్టేషన్లలో పిటిఆర్‌ఎస్‌లు మూడు ఉన్నప్పటికీ రెండు మాత్రమే అటంకం లేకుండా పనిచేస్తున్నాయి. ఒకటి మాత్రం ఎప్పుడూ ప్రమాదకరంగా ఉంటుంది. దీని వల్ల సిబ్బంది బయభ్రాంతులు చెందుచున్నారు. సుమారు ఏడాది కాలం నుంచి ఎల్‌వి లైన్ నుంచి 11 కెవి లైనుగా మారినప్పటి నుంచి సిటి బుస్‌సింగ్ పూర్తి మరమత్తులో ఉన్నప్పటికీ అధికారులు ఎటువంటి చర్యలూ తీసుకోవడం లేదు. రాత్రి సమయంలో సబ్‌స్టేషన్ పరిధి యార్డులో లైటింగ్ లేక అందులో పని చేసిన సిబ్బంది ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోని భయపడుతున్నారు. మూడు సబ్‌స్టేషన్ల పరిధిలో 866 ట్రాన్స్‌ఫార్మర్లకు 17502 విద్యుత్ కనెక్షన్లు ఉన్నాయి.

సిబ్బంది కొరత

మండలంలోని మూడు సబ్‌స్టేషన్ల పరిధిలో సుమారు 22 మంది సిబ్బంది పనిచేయగా ప్రస్తుతం 16 మంది పని చేస్తున్నారు. ఇందులో సచివాలయ సిబ్బంది 8 మంది ఉన్నరు. ప్రతి రెండు వేల సర్వీసులకు ఒక డిపార్టుమెంటు లైన్‌మ్యాన్ ఉండాల్సి ఉన్నప్పటికీ 17502 సర్వీసులకు ఒకే లైన్‌మ్యాన్ ఉన్నారు.

పల్లా శ్రీనివాసరావును సత్కరిస్తున్న జిమా సభ్యులు

ఘనంగా జిమా వార్షికోత్సవం

ప్రజాశక్తి-ములగాడ : గాజువాక మూవీ ఆర్టిస్టులు అసోసియేషన్ (జిమా) ప్రథమ వార్షికోత్సవాన్ని ఆదివారం యాదవ్ కృష్ణ కల్యాణ మండపంలో ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా గాజువాక ఎమ్మెల్యే, టిడిపి రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు హాజరై వార్షికోత్సవాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కళాకారుల కోసం ఏర్పాటుచేసిన ప్రత్యేక భవనాన్ని వినియోగించుకోవాలని సూచించారు. కళాకారులకు అవసరమైన సహాయాన్ని అందిస్తానని హామీ ఇచ్చారు. మాజీ డిప్యూటీ మేయర్ దాడి సత్యనారాయణ మాట్లాడుతూ కళాకారులకు సౌకర్యాలు కల్పించేందుకు కృషి చేస్తానన్నారు. అనంతరం ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావును సత్కరించారు. ఈ కార్యక్రమంలో జబర్దస్త్ సత్తిపండు, డ్యాన్సర్ రూన్సీ, షేక్ శ్రీను, జిమా అధ్యక్షులు గుడివాడ శ్రీనివాసరావు, వైస్ ప్రెసిడెంట్ బాల కుమార్, కార్యదర్శి పైడిరాజు నూనెల, కోశాధికారి ఊకోటి వెంకటేశ్వరరావు, సరసపల్లి నూకరాజు, దుబాయ్ రాజు, అల్లు జోగినాయుడు, శరత్ కుమార్, మహేష్, వరలక్ష్మి, సౌది సురేష్, లంక కృష్ణ, గండేపల్లి అప్పారావు, జ్యోతి కుమారి, కె.మంగ తదితరులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

ప్రజాశక్తి -యంత్రాంగం

గోపాలపట్నం : గోపాలపట్నం జిల్లా పరిషత్ హైస్కూల్‌లో 1987-88లో చదువుకున్న విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం వైభవంగా నిర్వహించారు. పూర్వ విద్యార్థులు కలుసుకుకొని ఒకరినొకరు ఆప్యాయంగా పలుకరించుకున్నారు. ఆనాటి జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారు. ఈ సందర్భంగా పలు సాంస్కృతిక, సేవా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం అప్పటి ఉపాధ్యాయులను సత్కరించి జ్ఞాపికలను అందజేశారు. ఈ సందర్భంగా విశ్రాంత ప్రధానోపాధ్యాయులు కె.అప్పారావు, పూర్వ అధ్యాపకులు ఎస్వీపీ లక్ష్మీకుమార్, లక్ష్మీనారాయణ, ప్రేమకుమారి, ఉషారాణి, జగదాంబ, వజ్రావతి, నాగమణి, శాంతకుమారి, నిర్మల తదితరులు మాట్లాడుతూ, అంతంత మాత్రమే సదుపాయాలు ఉన్న నాటి రోజుల్లో చదువుకున్న విద్యార్థులు నేడు ఉన్నత స్థాయిలో ఉండడం తమకు గర్వకారణంగా ఉందన్నారు. 37 ఏళ్ళ తరువాత కూడా తమను గుర్తుంచుకుని సత్కరించడం ఎంతో సంతోషం కలిగిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో జివిఎంసి డిప్యూటీ మేయర్ జియ్యాని శ్రీధర్, జాతీయ జర్నలిస్ట్‌ల సంఘం కార్యదర్శి గంట్ల శ్రీనుబాబు, నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎన్ చంద్రశేఖర్, ప్రసన్న మాస్టర్, రాపేటి కృష్ణ అప్పారావు, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు. భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టాలని నిర్ణయం చేశారు.

ఆనందపురం : ఆనందపురం హైస్కూల్లో 2012- 13 విద్యా సంవత్సరంలో చదివిన విద్యార్థులు ఆదివారం అదే పాఠశాలలో కలుసుకున్నారు. పాత జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారు. ఈ సందర్భంగా పలువురు ఉపాధ్యాయులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో అప్పటి ప్రధానోపాధ్యాయులు రుత్తల సన్యాసిరావు, ప్రస్తుత ప్రధానోపాధ్యాయులు కె.రామకృష్ణ పట్నాయక్, పూర్వ ఉపాధ్యాయులు రాణి, చతపతి, రాంప్రసాద్, వ్యాయామ ఉపాధ్యాయులు జాన్ రత్నీ, పూర్వ విద్యార్థులు జయరాం, మధు, ముడసల శ్రీను, రాజు, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

బాక్సింగ్ క్రీడాకారిణికి రూ.5 వేలు ప్రోత్సాహకం

ప్రజాశక్తి -భీమునిపట్నం : మండలంలోని చిప్పాడ జెడ్‌పి హైస్కూల్‌లో 8వ తరగతి చదువుతున్న బాక్సింగ్ క్రీడాకారిణి కొసన ఆదిలక్ష్మిని అభినందిస్తూ ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా ప్రతినిధులు ఆదివారం రూ.5 వేలు ప్రోత్సాహక బహుమతి అందజేశారు. భారత్ బాక్సింగ్ ఫెడరేషన్ ఆధ్వర్యాన హర్యానాలోని రోహతక్‌లో జరిగిన జాతీయ స్థాయి బాక్సింగ్ పోటీల్లో రజత పతకం సాధించిన ఆదిలక్ష్మి సెప్టెంబర్‌లో జరుగనున్న అంతర్జాతీయ బాక్సింగ్ పోటీల్లో పాల్గొనున్నట్లు అసోసియేషన్ ప్రతినిధులు తెలిపారు. ఈమె మరిన్ని పతకాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఫాఐ ప్రతినిధులు కాళ్ల సన్నీ, ఎం.సూర్యశ్రీనివాస్, ఎం.గోపి, కె.రమణారావు, కోచ్ ఆదినారాయణ పాల్గొన్నారు.

కాలుష్య కోరల్లో వెల్లంకి

- చోద్యం చూస్తున్న అధికారులు
- అయోమయంలో గ్రామస్తులు

ఎవర్ గ్రీన్ ప్రైవేట్ కంపెనీ నుంచి వెలువడుతున్న పొగ

ప్రజాశక్తి -ఆనందపురం : ఆనందపురం మండలం వెల్లంకి గ్రామపంచాయతీ కాలుష్య కోరల్లో చిక్కుకుంది. వెల్లంకి పంచాయతీ పరిధిలోని బొడ్డపాలెం, గారిపేట, వెల్లంకి-2 తదితర గ్రామాలలో సుమారు 6000 జనాభాకు పైగా నివసిస్తున్నారు. గ్రామాల నడుమ కాలుష్యం వెదజల్లే సుమారు 12 కంపెనీలు ఉన్నాయి. ఈ కంపెనీల నుంచి వెలువడిన కాలుష్యం వ్యర్థాలు వల్ల భూగర్భ జలాలు కలుషితమయ్యాయి. తాగేందుకు మంచినీరు దొరికే పరిస్థితి లేకుండా పోయింది. పచ్చని పొలాలు నేడు బీడు భూములుగా మారిపోయాయి. వంకాయ, దొండకాయలకు వెల్లంకి గ్రామం ఎంతో ప్రసిద్ధి చెందింది. ప్రస్తుతం ఈ పంటలు ఆ గ్రామాల్లో కానరావడంలేదు. ఇక్కడ కంపెనీల నుంచి వెలువడే కాలుష్యం వల్ల పంటలు పండడం లేదు. భూగర్భ జలాలు కలుషితం కావడంతో స్థానికులు వ్యాధుల బారిన పడుతున్నారు.

ఉద్యోగాల్లో స్థానికులకు మొండి చెయ్యి

గ్రామాలలో పరిశ్రమలు ఎక్కువగా ఉన్నప్పటికీ స్థానికులకు ఉద్యోగాలు లేకపోవడం గమనార్హం. ఈ ప్రాంతంలో బాలాజీ, ఎవర్ గ్రీన్, బజరంగబలి, రాయల్ తదితర ప్లైవుడ్ కంపెనీలతోపాటు స్ప్రింట్, ఎవరు బ్లూ తదితర ఐస్ కంపెనీలు కూడా ఉన్నాయి. స్ప్రింట్ కంపెనీలో సుమారు 1500 మంది, ఎవర్ గ్రీన్, రాయల్ ప్లై వుడ్, బజరంగబలి తదితర ప్రైవేట్ కంపెనీలలో వందలాది మంది కార్మికులు పని చేస్తున్నారు. వీరంతా వివిధ రాష్ట్రాల నుంచి వచ్చి పనిచేస్తున్నవారే. ఈ కంపెనీలలో లేబర్‌ను తప్పించి చదువుకున్న స్థానిక యువకులను ఒక్కరిని కూడా తీసుకోలేదు.

కాలుష్యం వెదజల్లే ఎవర్ గ్రీన్, బజరంగబలి, బాలాజీ రాయల్ ప్లైవుడ్ కంపెనీలలో కలపను వేడి చేయడానికి ఉపయోగించే కెమికల్ చెక్కలు పచ్చిగా ఉండడంతో పొగ విపరీతంగా వెలువడి గ్రామాలను కలుషితం చేస్తున్నాయి. వీటి నుండి వెలువడే పొగను నిలువరించాల్సి ఉన్నప్పటికీ స్థానిక నాయకులు, అధికారులు మామూళ్ల కక్కుర్తిలో పడి ప్రజలు ఆరోగ్యాలను గాలికి వదిలేస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. స్ప్రింట్ , ఎవర్‌గ్రీన్ బ్లూ కంపెనీల నుండి వెలువడే వ్యర్థ నీటిని స్థానికంగా ఉన్న చెరువులు, గెడ్డల్లో వదిలేస్తున్నారు. దీని వల్ల పశువుల అనారోగ్యాలకు గురవుతున్నాయి.

కాలుష్యం పక్కనే విద్యార్థులు

ఈ కంపెనీల సమీపంలోనే వెల్లంకి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, వెల్లంకి టు బొడ్డపాలెం, గారిపేట ప్రాథమిక పాఠశాలలు ఉన్నాయి. వందలాదిమంది విద్యార్థులు చదువుతున్నారు. ఈ కంపెనీల కాలుష్యం వల్ల విద్యార్థులు శ్వాస సంబంధ వ్యాధులతో బాధపడుతున్నారు.

ఇటీవల ఎవర్ గ్రీన్ ప్లైవుడ్ కంపెనీలో లేబర్ అధికారులు ఉదయం నుంచి సాయంత్రం వరకు తనిఖీలు చేసినా ఎటువంటి చర్యలు చేపట్టలేదు. ప్రజలు ఆరోగ్యాలతో చెలగాటమాడుతున్న కంపెనీలపై చర్యలు చేపట్టాలని గ్రామస్తులు కోరుతున్నారు.

గణేష్ విగ్రహం పేరుతో దందాకు సిద్ధం

శ్రీనగర్‌లో ఏర్పాటుచేస్తున్న విగ్రహం

ప్రజాశక్తి -గాజువాక : ప్రతి సంవత్సరం గాజువాక లంకా మైదానంలో భారీ గణేష్ విగ్రహం ఏర్పాటు చేయడం, ఎక్కువ మొత్తంలో డబ్బులు వసూలు చేయడం జరుగుతూ వస్తోంది. ఈ ఏడాది లంకా మైదానంలో ఏర్పాటు చేయడానికి స్థల యజమాని అనుమతి ఇవ్వకపోవడంతో ఇప్పుడు గాజువాక గణేష్ ఉత్సవ పేరుతో శ్రీనగర్‌లోని టిఎన్ఆర్ అండ్ టిబికె కాలేజ్ వెనుక భాగంలో గణేష్ విగ్రహాన్ని ఏర్పాటు చేస్తున్నారు. గత ఏడాది లంకా మైదానంలో ఏర్పాటుచేసిన భారీ విగ్రహానికి అప్పట్లో అధికారంలో ఉన్న వైసిపి నాయకుల సహకారంతో, ఉత్సవ కమిటీ పేరుతో భారీగా డబ్బులు వసూలు చేశారు. అంతేకాకుండా పార్కింగ్ ఫీజు, చెప్పుల స్టాండ్ పెట్టి కూడా డబ్బులు వసూలు చేశారు. వసూలు చేసిన డబ్బుకు ఎలాంటి లెక్కలు చూపకుండా నిమజ్జనం కూడా మధ్యలోనే వదిలివేశారు. అప్పట్లో వైసిపి అండదండలు ఉన్న ఆయనకు ఇప్పుడు తెలుగుదేశం సహకారం లేకపోవడంతో శ్రీనగర్లో ఏర్పాటుచేసి మరలా అదే విధంగా వసూలు చేయడానికి ప్రయత్నాలు చేస్తున్నారు. ప్రజల సెంటిమెంట్‌ను అడ్డం పెట్టుకొని డబ్బులు వసూలు చేయాలని ప్రయత్నాలు చేపట్టారు. ప్రస్తుతం ఏర్పాటుచేస్తున్న విగ్రహ స్థలంలో పైనుంచి హై టెన్షన్ వైర్లు ఉన్నాయి. దీంతో స్థానికులు భయపడుతున్నారు. దీన్ని ఒక వ్యాపారంలా చూస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి.

బొత్సకు అభినందనలు

ప్రజాశక్తి -గాజువాక : ఉమ్మడి విశాఖ జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఏకగ్రీవంగా ఎన్నికైన బొత్స సత్యనారాయణను వైసిపి జిల్లా కార్యదర్శి ప్రగడ వేణుబాబు ఆధ్వర్యాన పలువురు వారి స్వగృహంలో కలిసి అభినందనలు తెలిపారు. ఆయన్ను కలిసిన వారిలో ముద్దపు దామోదర్, దుగ్గపు దానప్పలు, కొండ గోవిందరాజులు, దాసరి అప్పుడు, ప్రగడ రాము, బుల్లెట్ రమణ ఉన్నారు.

రైల్వేస్టేషన్ వద్ద రాంగ్ పార్కింగ్ ఫైన్

ప్రజాశక్తి -గోపాలపట్నం : సింహాచలం రైల్వే స్టేషన్‌కు రైలు ఎక్కడానికి వెళ్లేవారు, స్టేషన్లో దిగి బయటకు వచ్చేవారికి దారి లేకుండా వాహనాలను పార్కింగ్ చేస్తుండటంతో ఆర్‌పిఎఫ్ సిబ్బంది దృష్టిసారించారు. నో పార్కింగ్ బోర్డులు పెట్టినా ఎక్కడకక్కడ పార్కింగ్ చేసి వెళ్లిపోతున్నారు. దీంతో ప్రయాణికులు అవస్థలు పడుతున్నారు. రైల్వే స్టేషన్‌లో పార్కింగ్ ఉన్నప్పటికీ డబ్బులు కట్టాల్సి వస్తుందని స్టేషన్ ఆవరణలోనే విచ్చలవిడిగా పార్కింగ్ చేస్తున్నారు. దీంతో ఆర్‌పిఎఫ్ ఎస్ఐ మమత, కానిస్టేబుల్ సోనాలి ద్విచక్ర వాహనదారులకు ఫైన్ వేశారు.

సెల్ టవర్ నిర్మించొద్దని నిరసన

ప్రజాశక్తి -మధురవాడ : జనావాసాల మధ్య సెల్ టవర్లు నిర్మించొద్దని ఆయా కాలనీవాసులు నిరసన వ్యక్తం చేస్తున్నారు. జివిఎంసి 8వ వార్డు పరిధిలోని షిప్‌యార్డ్ కాలనీ, ధర్మపురి కాలనీ, టిజెర్ కాలనీ మధ్యలో ఒక సెల్ టవర్ నిర్మాణం చేపట్టారు. దీనిని నిర్మించొద్దంటూ ఆయా కాలనీవాసులు సెల్ టవర్ నిర్మాణం జరిగిన చోట ఆదివారం నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సెల్ టవర్ నుంచి వెలువడే రేడియేషన్ ప్రజల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతుందని ఎన్నో అధ్యయనాలు చెబుతున్నాయన్నారు. జనావాసాల మధ్యే ఈ టవర్లు ఏర్పాటు అన్యాయంన్నారు. నిర్మాణం ఆపాలని ఫిర్యాదులు చేసినా అధికారులు స్పందించడంలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

బీసీ రోడ్డులో రక్తదాన శిబిరం



రక్తదానం చేస్తున్న యువకులు

ప్రజాశక్తి -గాజువాక : మెగాస్టార్ చిరంజీవి జన్మదిన వేడుకలను పురస్కరించుకొని అభిమానులు వారోత్సవాలు నిర్వహించారు. వారోత్సవాల్లో భాగంగా ఆదివారం బీసీ రోడ్ ఆంధ్ర బ్యాంక్ కూడలిలో అఖిలభారత మెగా ఫ్యామిలీ ఉపాధ్యక్షులు కొయిలాడ శ్రీనివాసరావు పర్యవేక్షణలో మెగాస్టార్ చిరంజీవి యువత అధ్యక్షులు పొలరౌతు వెంకటరమణ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. తెలుగుదేశం రాష్ట్ర అధ్యక్షులు, స్థానిక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు శిబిరాన్ని ప్రారంభించి మాట్లాడారు. సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించడంలో మెగా ఫ్యామిలీ అభిమానులు ఎప్పుడూ ముందుంటారన్నారు. అభిమాన హీరో జన్మదిన వేడుకలను పురస్కరించుకొని సామాజిక సేవ కార్యక్రమాలు చేయడం అభినందనీయమన్నారు. ఇటువంటి రక్తదాన శిబిరాలలో స్వచ్ఛందంగా ముందుకొచ్చి రక్తదానం చేసిన యువతను అభినందించారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంక్ పీఆర్ఓ రావు, దాసరి బుజ్జి, బొంతు కనకరాజు, ఎం.దేముడు, సిహెచ్.శంకరరెడ్డి, పల్లారాజు, పల్లా కనకరాజు, ఉరుకూటి రాము, నర్సింగ్ పాల్గొన్నారు.

ప్రభుత్వ నిబంధనలు బేఖాతరు!

- సెలవు రోజుల్లో విద్యాసంస్థల నిర్వహణ
- చోద్యం చూస్తున్న ప్రభుత్వ అధికారులు
- ప్రశ్నించిన ఎస్ఎఫ్ఐ నేతలతో వాగ్వాదం

ప్రశ్నించిన ఎస్ఎఫ్ఐ నేతలతో వాగ్వాదం చేస్తున్న కాలేజీ యాజమాన్య ప్రతినిధులు

ప్రజాశక్తి -అనకాపల్లి : ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కి ఆదివారం సెలవు రోజున తరగతులు నిర్వహిస్తున్న కళాశాల యాజమాన్యాలపై తక్షణమే చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ డిమాండ్ చేసింది. అనకాపల్లి జిల్లా కేంద్రంగా ఆదివారం డాక్టర్ హిమశేఖర్ జూనియర్ కాలేజీ ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా కళాశాల నిర్వహించడాన్ని వ్యతిరేకిస్తూ కళాశాల ముందు ధర్నా చేశారు. పబ్లిక్ హాలిడే రోజున జూనియర్ కళాశాల విద్యార్థులకు తరగతులు నిర్వహించడం నిబంధనలను అతిక్రమించడమేనని అన్యాయమని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు రమణ, డివిజన్ సెక్రెటరీ నాగ వెంకట రమణ ఆరోపించారు. దీనిపై సంబంధిత యాజమాన్యాలను ప్రశ్నిస్తే వాగ్వాదానికి దిగుతున్నారని మండిపడ్డారు. ఒత్తిడితో ఎంతో మంది విద్యార్థులు చనిపోతున్నారని గుర్తించిన ప్రభుత్వం, బాలల హక్కుల కమిషన్ వంటివి గుర్తించి, సెలవు రోజుల్లో తరగతులు నిర్వహించొద్దని ఆదేశాలిచ్చినా, ప్రైవేట్ కాలేజీల యాజమాన్యాలు తమకు పట్టనట్లు వ్యవహరించడం దుర్మార్గమన్నారు. దీనిపై తక్షణమే విద్యాశాఖ అధికారులు స్పందించి సంబంధిత కళాశాల యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేకుంటే పెద్ద ఎత్తున విద్యార్థులతో కలిసి ఉద్యమిస్తామని హెచ్చరించారు.. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా సెక్రెటరీ ఎం. రమణ ,డివిజన్ సెక్రెటరీ నాగ రమణ ఎస్ఎఫ్ఐ మండల నాయకులు శివాజీ, వెంకటేష్, రమేష్ పాల్గొన్నారు.

ఎపి డిప్యూటీ సీఎం కప్ క్రికెట్ టోర్నీ

2న పవన్‌కల్యాణ్ పుట్టిన రోజున నిర్వహణకు సన్నాహాలు

బ్రోచర్ ఆవిష్కరిస్తున్న జనసేన నేతలు

ప్రజాశక్తి-సబ్బవరం : వచ్చేనెల 2న ఎపి డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పుట్టినరోజును పురస్కరించుకొని పెందుర్తి నియోజకవర్గ స్థాయి డిప్యూటీ సీఎం కప్ క్రికెట్ టోర్నమెంట్‌ను నిర్వహించనున్నట్లు జనసేన జిల్లా సీనియర్ నాయకులు బలిరెడ్డి అప్పారావు తెలిపారు. ఆదివారం తన నివాసంలో విలేకరుల సమావేశంలో దీనికి సంబంధించిన బ్రోచర్, పోస్టర్లను జనసేన నేతలతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎపి డిప్యూటీ సీఎం పుట్టినరోజు ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు స్పష్టం చేశారు ఇదే సమయంలో నియోజకవర్గస్థాయి క్రికెట్ టోర్నమెంట్ కప్ నిర్వహిస్తామన్నారు. క్రికెట్ టోర్నీలో విజేతలకు ప్రథమ బహుమతిగా రూ.30 వేల నగదు, రన్నరప్‌కు రూ.20 వేల నగదుతో పాటు ట్రోఫీని అందజేయనున్నట్లు తెలిపారు. అలాగే మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్ , మ్యాన్ ఆఫ్ ద సిరీస్,బెస్ట్ బౌలర్లకు రూ.2 వేలు నగదు ప్రోత్సాహక బహుమతులు, షీల్డ్‌లను అందజేస్తామన్నారు. సెప్టెంబర్ 2న పవన్ కళ్యాణ్ పుట్టినరోజు సందర్భంగా డొక్కా సీతమ్మ పేరిట మండల కేంద్రంలో భారీ అన్నసమారాధన నిర్వహిస్తామన్నారు.. కార్యక్రమంలో జనసేన నేతలు సాలాపు వెంకటేశ్వరరావు , గండి దుర్గాప్రసాద్, మండల జనసేన పార్టీ అధ్యక్షుడు కర్రి కనకరాజు ,ఉగ్గిన రాము, బలిరెడ్డి రామకష్ణ, బాదిరెడ్డి సత్యనారాయణ, బగ్గు ఈశ్వరరావు, గొర్లి అప్పలనాయుడు, టి శేఖర్, జెట్టి ప్రసాద్, పూర్ణ, పూర్ణచంద్ర, మంగరాజు పాల్గొన్నారు.

ఘనంగా పీలా గోవింద జన్మదిన వేడుకలు

మాజీ ఎమ్మెల్యే గోవిందను సత్కరిస్తున్న కూటమి నేతలు, అభిమానులు

ప్రజాశక్తి- అనకాపల్లి : అనకాపల్లి మాజీ ఎమ్మెల్యే, తెలుగుదేశం పార్టీ నియోజకవర్గం ఇన్‌ఛార్జి పీలా గోవింద సత్యనారాయణ జన్మదిన వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు.ముందుగా ఉనూకాంబిక అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా పీలా గోవింద్‌ను ఆలయ ఇఒ బండారు ప్రసాద్, మాజీ నూకాంబిక దేవస్థానం చైర్మన్ మళ్ల సురేంద్ర సత్కరించారు. అనంతరం సంతోషిమాత దేవాలయం వద్ద తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు బత్తుల తాతయ్య బాబు, మాడుగుల నియోజవర్గం ఇంచార్జ్ పివిజి కుమార్ తెలుగుదేశం పార్టీ నాయకులు సమక్షంలో కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా పీలా గోవింద్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో మూడు పార్టీల నేతలు, అభిమానులు, కార్యకర్తలు సమక్షంలో పుట్టినరోజు వేడుకలు నిర్వహించడం చాలా సంతోషంగా ఉందన్నారు.కార్యక్రమంలో గోవింద తనయుడు పీలా శ్రీకాంత్, ఉగ్గిన రవణమూర్తి, కాయల మురళి, పెంటకోట రాము, పచ్చి కూర రాము, కర్రి బాబి, మళ్ళ సీతారాములు, మళ్ల రాజా 80వ డివిజన్ ఇంచార్జ్, బొడ్డెడ జోగినాయుడు 82వ డివిజన్ ఇంచార్జ్, పోలారపు త్రినాథ్, 83వ డివిజన్ బోద్దపు ప్రసాద్, కొణతాల రత్నకుమారి, సబ్బవరపు గణేష్, మళ్ళ సంతోష్, తలారి కాశి, మొయ్య నూకరాజు, శేఖర్, మేడిశెట్టి నూకరాజు, సురే సతీష్, ఎంఎస్ఎన్, సందిన సునీల్, నర్సింగ్, కొణతాల నూక నాయుడు, పిట్ల రాజు, ఎస్. భానుచందర్ (అఖి), ఆళ్ల జగతి, బెల్లాన శ్రీనివాస్, షేక్ రియాజ్, పవన్, కర్రి నాయుడు, వేగి కృష్ణ, దొర, సూర్య, మణికంఠ, గణేష్, కిరణ్ పాల్గొన్నారు.

82వ వార్డులో అన్నదానం

పీలా గోవింద సత్యనారాయణ జన్మదిన సందర్భంగా 82వ డివిజన్ టిడిపి ఇన్‌ఛార్జి పోలారపు త్రినాద్, వార్డు నాయకులు ఆధ్వర్యంలో గాంధీనగరం సత్యసాయి సాయిబాబా మందిరం ట్రస్ట్‌లో పేదలకు అన్నదానం చేశారు.కార్యక్రమంలో సురే సతీష్, పీలా లోకేష్, ఆకుల వెంకట అప్పారావు, పలక నాగేష్, ఎర్రంశెట్టి వెంకట్, శ్రీను, ఎస్. భాను చందర్ (అఖి), ముప్పిడి మణికంఠ, కిరణ్, పుష్పరాజు పాల్గొన్నారు.

కశింకోట : మాజీ ఎమ్మెల్యే అనకాపల్లి నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి పీలా గోవింద సత్యనారాయణకు మండల టిడిపి నేతలు, కార్యకర్తలు పుష్పగుచ్ఛం ఇచ్చి జన్మదినశుభాకాంక్షలు తెలిపారు. పీలాకు శుభాకాంక్షలు తెలిపిన వారిలో మాజీ మండల ఉపాధ్యక్షులు వేగి గోపికృష్ణ, మాజీ ఎంపిపి పెంటకోట సుబ్బలక్ష్మి రాము, జిల్లా మైనారిటీ సెల్ అధ్యక్షులు ఎస్.కె. రెహమాన్ (బాబర్), మాజీ సర్పంచ్‌లు కర్రి దుర్గినాయుడు, బుదిరెడ్డి గంగయ్య, ఎంపిటిసి షేక్ దర్గా, కలగా సోమేశ్వరరావు, మండల తెలుగు యువత నాయకులు కాండ్రేగుల సతీష్, నైనంశెట్టి రమణరావు, ఉల్లింగల రమేష్, ఉగ్గిని రమణమూర్తి, తిర్రి చిరంజీవి, తెలుగు మహిళ మండల అధ్యక్షురాలు శీరం వెంకటలక్ష్మి, కూటమి నాయకులు దొడ్డి నాగేశ్వరరావు ఉన్నారు.

గోవిందకు జన్మదిన శుభాకాంక్షలు చెబుతున్న కశింకోట టిడిపి నేతలు

పాఠశాల అభివృద్ధికి వితరణ

హెచ్‌ఎంకు ఆర్థికసాయం అందజేస్తున్న పైడిరాజు

ప్రజాశక్తి- దేవరాపల్లి : తామరబ్బ ఎంపియుపి పాఠశాల మౌలిక అవసరాలకు టిడిపి సీనియర్ నాయకులు ముసలి పైడిరాజు స్వచ్ఛందంగా రూ.5 వేలు విరాళాన్ని పాఠశాల హెచ్ఎమ్‌కు అందజేశారు. కొత్తగా ఎన్నికైన పాఠశాల యాజమాన్య కమిటీని పైడిరాజు అభినందించారు. తామరబ్బ, బొడ్డపాడు యువత, టిడిపి నాయకులు ముసలి పైడిరాజు, శెట్టి అప్పలకొండ శెట్టి మంగరాజు సారథ్యంలో పంచాయతీ, పాఠశాల అభివృద్ధికి శ్రమిస్తున్నారు.కార్యక్రమంలో టిడిపి మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు ముసలి తమ్మయ్య, టిడిపి నాయకులు శెట్టి మంగరాజు, దెబ్బరి రాజబాబు, ఉప్పేటి రాజు, కడారి శ్రీను, దాయరి దేముడు, మూలగుమ్మి నారాయణ, తామల బుచ్చిబాబు, గిన్నెల లక్ష్మణ్ పాల్గొన్నారు.

ఘనంగా భాస్కరరావు విగ్రహావిష్కరణ

భాస్కరరావు విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యేలు సుందరపు, బండారు

ప్రజాశక్తి- రాంబిల్లి : మండలంలోని లాలం కోడూరులో టిడిపి సీనియర్ నేత లాలం భాస్కరరావు విగ్రహాన్ని ఆవిష్కరించారు. అనకాపల్లి ఎంపీ సిఎం రమేష్ అనకాపల్లి, మాడుగుల, ఎలమంచిలి ఎమ్మెల్యేలు కొణతాల రామకృష్ణ, బండారు సత్యనారాయణమూర్తి, సుందరపు విజయకుమార్, టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి ప్రగడ నాగేశ్వరరావు, ఇతర ముఖ్యనేతలు, కూటమి నేతలు, కార్యకర్తలు, అభిమానులు, లాలం కుటుంబసభ్యుల సమక్షంలో వైభవంగా నిర్వహించారు.

మండల సర్పంచ్‌ల సంఘం నూతన కార్యవర్గం

ఎన్నికైన నూతన కార్యవర్గ ప్రతినిధులు

ప్రజాశక్తి-.అనకాపల్లి : అనకాపల్లి మండల సర్పంచ్‌ల సంఘం కార్యవర్గం ఎన్నికల సమావేశం ఆదివారం బొజ్జన్నకొండ వద్ద నిర్వహించారు. ఈ ఎన్నికలలో వెంకుపాలెం సర్పంచ్ రాపేటి నాగేశ్వరావును అధ్యక్షులుగా, అక్కిరెడ్డిపాలెం సర్పంచ్ సాలాపు శాంతి సూరప్పావు ఉపాధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కార్యదర్శిగా తుమ్మపాల సర్పంచ్ తట్టా పెంటయ్య నాయుడు,కోశాధికారి గా యల్లపు వెంకట రమేష్, డైరెక్టర్లుగా మార్టూరు సర్పంచ్ కరణం రెవిన్యూ నాయుడు, మెట్టపాలెం సర్పంచ్ ముప్పల రాము, నందవరపు సూరిబాబు, చింతనిప్పుల అగ్రహారం సర్పంచ్ కొల్లుమళ్ళ గోవింద రావు, బవులవాడ సర్పంచ్ మజ్జి వెంకటప్పారావు,మీడియా కన్వీనర్‌గా సప్పారపు వరహాలబాబు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

హైకోర్టు, ఎమ్మెల్యే ఆదేశాలను పట్టించుకోరా ?

- తుమ్మపాల సుగర్స్‌ను భ్రష్టు పట్టించేలా ఎమ్‌డి చర్యలు
- షేర్ హోల్డర్స్ అసోసియేషన్ ఆవేదన
- మళ్లీ హైకోర్టును ఆశ్రయించేందుకు సన్నద్ధం

తుమ్మపాల సుగర్ ఫ్యాక్టరీ, ఇన్‌సెట్‌లో షేర్‌హోల్డర్స్ ప్రధాన కార్యదర్శి మోదినాయుడు

ప్రజాశక్తి -అనకాపల్లి : అనకాపల్లి వివి రమణ సహకార చక్కర కర్మాగారం ఇన్‌ఛార్జి ఎండి టీవీఎస్ శాస్త్రి ఫ్యాక్టరీని భ్రష్టు పట్టించేలా చర్యలు తీసుకుంటున్నారని, దీనిపై హైకోర్టును ఆశ్రయించేందుకు సిద్ధంగా ఉన్నామని షేర్ హోల్డర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి గొర్లి మోది నాయుడు ఆవేదన వ్యక్తం చేశారు. ఆదివారం విలేకరులతో మాట్లాడుతూ రైతుల ఆస్తులను ప్రైవేటు వ్యక్తులకు కట్టబెట్టే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. గత వైసిపి ప్రభుత్వం లిక్విడేషన్ ద్వారా ఫ్యాక్టరీని అమ్మకానికి ప్రయత్నించిందని, దీనిని తాము హైకోర్టును ఆశ్రయించి అడ్డుకున్నామన్నారు. హైకోర్టు ఆదేశాలకు భిన్నంగా గత ప్రభుత్వం లిక్విడేటర్‌ను ఫ్యాక్టరీ ఇన్‌ఛార్జి ఎండిగా నియమించిందన్నారు. దీనిపై ప్రస్తుత ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ పూర్వపు ఎండి సన్యాసినాయుడు, ప్రస్తుత ఎండి శాస్త్రి తో చర్చలు జరిపి ఫ్యాక్టరీ యంత్రాలు నిరంతరం దొంగతనానికి గురవుతుండడంతో ప్రస్తుత సిబ్బందిని మార్చాలని ఆదేశించారన్నారు. ఈ ఏడాది మార్చిలో ఫ్యాక్టరీ రిటైర్మెంట్ కార్మికుల బకాయిలు చెల్లించేందుకు ప్రభుత్వం నిధులు విడుదల చేసినా, దినవేతన కార్మికులకు గ్రాడ్యూటీని ఎండి నిలిపివేయడంపై ఎమ్మెల్యే రామకృష్ణ అసహనం వ్యక్తం చేస్తూ, తక్షణమే చెల్లించాలని ఆదేశించినా నేటికీ ఎటువంటి చర్యలు తీసుకోలేదన్నారు. ఫ్యాక్టరీలో జరుగుతున్న దొంగతనాలు, ఫ్యాక్టరీ స్థలాల దురాక్రమణ, ఫ్యాక్టరీ ఆవరణలో అనధికార మద్యం దుకాణాలు, బెల్ట్ షాపులు గత ప్రభుత్వం నుంచి కొనసాగుతున్నాయని దీనిపై కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. ఎమ్మెల్యే రామకృష్ణ ఆదేశించినా లక్షలాది రూపాయల ప్రయోజనాలు పొందిన పిఆర్ఎస్ సిబ్బందిని కొనసాగించడంలో ఆంతర్యాన్ని ఇంచార్జ్ ఎండి చెప్పాలన్నారు. అలాగే ప్రభుత్వం కార్మికుల బకాయిల చెల్లింపులకు విడుదల చేస్తున్న నిధులపై వచ్చే వడ్డీ ఏం చేస్తున్నారో బహిర్గతం చేయాలన్నారు. పర్మినెంట్ కార్మికుల వీఆర్ఎస్ చెల్లింపుల్లో లక్షలాది రూపాయల అక్రమాలు జరిగాయని ఆరోపించారు. వీటిపై తక్షణమే స్థానిక ఎంపీ ఎమ్మెల్యేలు స్పందించాలని , లేకుంటే మరోసారి హైకోర్టును ఆశ్రయిస్తామన్నారు.

ఇద్దరికి గౌరవ డాక్టరేట్‌లు

గౌరవ డాక్టరేట్ అందుకుంటున్న గుండపు నాగేశ్వరరావు

ప్రజాశక్తి-ములగాడ : 78వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని దోమన చిన్నారావు చారిటబుల్ ట్రస్ట్ సేవా సంస్థ ఆధ్వర్యాన ఇంటర్నేషనల్ గ్లోబుల్ ప్రైస్ యూనివర్సిటీ (అమెరికా) కార్పొరేటర్ గుండపు నాగేశ్వరరావుకు గౌరవ డాక్టరేట్ అందించారు. జిఎన్‌ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న గుండపు నాగేశ్వరరావుకు గౌరవ డాక్టరేట్ రావడం అభినందనీయమని స్థానికులన్నారు.

ఖాదర్ బాబాకు గౌరవ డాక్టరేట్

ఎంవిపి.కాలనీ : ఓ వైపు పేదలకు సమాజ సేవలు అందిస్తూ.. మరో వైపు విఆర్‌ఎగా ఉద్యోగ విధులు నిర్వహిస్తూ అందరితో ప్రశంసలు పొందుతున్న చిన్న వాల్తేర్‌కు చెందిన సమాజ సేవకులు ఖాదర్ బాబాకు సన్ రైజ్ యూనివర్సిటీ గౌరవ డాక్టరేట్ పురస్కారాన్ని ప్రదానం చేసింది. విశాఖ పబ్లిక్ లైబ్రరీలో జరిగిన ఓ కార్యక్రమంలో ఆయన పురస్కారాన్ని స్వీకరించారు. ముఖ్య అతిథులుగా కెజిహెచ్ మాజీ సూపరింటెండెంట్ డాక్టర్ అర్జున, జివిఎంసి జోనల్ కమిషనర్ ఆర్‌జివి.కృష్ణ, మాజీ డిప్యూటీ మేయర్ దాడి సత్యనారాయణ, తదితరుల నుంచి ఖాదర్ బాబా గౌరవ డాక్టరేట్ అందుకున్నారు.

వర్షంతో పైర్లకు ఊపిరి

పొలాల్లో కురుస్తున్న వర్షం

ప్రజాశక్తి- వడ్డాది / బుచ్చయ్యపేట : కొద్దిరోజులుగా ఎండలతో అల్లాడుతున్న ప్రజానీకానికి ఉపశమనం లభించింది. ఆదివారం మధ్యాహ్నం వరకు ఎండతో అల్లాడిన ప్రజలకు సాయంత్రం వాతావరణం చల్లబడింది. బుచ్చయ్యపేట మండలం వడ్డాది, చిన్నప్పలపాలెం దిబ్బడి బుచ్చయ్యపేట పరిసర ప్రాంతాలలో ఆదివారం సాయంత్రం ఓమోస్తరు వర్షం కురిసింది. కొద్ది రోజులుగా వేసవిని తలపించే విధంగా కాసిన ఎండలకు నారుమడులు ఎండిపోయాయి. దీంతో ఆందోళనకు గురైన రైతులు వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లు, ఊటబావుల నుండి మోటార్లతో నీటిని తోడి ఆకుమడులను కాపాడు కుంటున్నారు. ఆదివారం కురిసిన వర్షం వరి నారుకు ఊపిరినిచ్చింది. దీంతో రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు

రాఖీలకు గిరాకీ

ప్రజాశక్తి- కశింకోట : రక్షాబంధన్, రాఖీ పండుగ నేపథ్యంలో రాఖీలను విక్రయించే దుకాణాలు, స్వీట్లు, వస్త్ర దుఖాణాల వద్ద కొంచం సందడి నెలకొంది. సోదర భావానికి ప్రతీకగా అక్కాచెల్లెళ్లు, అన్నదమ్ములకు రాఖీని కట్టే వేడుక రాఖీ పండగ సోమవారం నిర్వహించనున్న నేపథ్యంలో ఆయా దుకాణాల వద్ద రాఖీల రేట్లను కొంచం పెంచి అమ్ముతున్నారని అంటున్నారు.

దుకాణంలో అమ్మకానికి ఉన్న రాఖీలు

మట్టి గణపతులను పూజించాలని ర్యాలీ

అవగాహన ర్యాలీలో పాల్గొన్న మహిళలు, కమిటీ ప్రతినిధులు

ప్రజాశక్తి -అనకాపల్లి : పర్యావరణానికి హాని కలిగించే ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాలను కాకుండా పర్యావరణ హితమైన మట్టి గణపతులనే పూజించాలని కోరుతూ ఆదివారం అనకాపల్లి ప్రధాన రహదారులలో వినాయక ఉత్సవ సామూహిక నిమజ్జనోత్సవ కమిటీ వ్యవస్థాపక అధ్యక్షులు చైర్మన్ ఆడారి కుమారస్వామి ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. మట్టి గణపతిని పూజించండి పర్యావరణాన్ని పరిరక్షించండి, ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాలను విడనాడండి నినాదాలతో చిన్న నాలుగు రోడ్ల జంక్షన్ నుంచి ప్రధాన రహదారుల గుండా పెద్దఎత్తున మహిళలతో ర్యాలీ చేశారు. వచ్చేనెల 7వ తేదీన జరిగే వినాయక చవితికి ఇంటింటా, వీధుల్లో మండపాల్లో మట్టి గణపతులను పూజించాలని కోరారు. సెప్టెంబర్ 5వ తేదీ వరకు రకరకాల ప్రాంతాల్లో మట్టి గణపతలను పూజించాలని కోరుతూ ప్రచార కార్యక్రమాలు చేపడతామని కమిటీ వ్యవస్థాపక అధ్యక్షులు ఆడారి కుమారస్వామి తెలిపారు. కార్యక్రమంలో కడిమిశెట్టి రాజు, కమిటీ నేతలు పి సోమశేఖర్ పట్నాయక్, దాడి బుజ్జి పెంటకోట వరప్రసాద్,కర్రి భరత్, అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

ఆసక్తిగల రైతులకు ఔషధ మొక్కలు

జానకిరామ్

ప్రజాశక్తి- కె.కోటపాడు: అంతరించిపోతున్న ఔషధ మొక్కలను సంరక్షించే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ఆసక్తి గల రైతులకు ఔషధ మొక్కలు సరఫరా చేయటానికి చర్యలు తీసుకుందని రీజనల్ బయోడైవర్సిటీ కోఆర్డినేటర్ జానకిరామ్ తెలిపారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. ప్రస్తుతం ఎంతోమందికి తెలియని 70 రకాల ఔషధ మొక్కలను ప్రభుత్వపరంగా సరఫరా చేస్తామన్నారు. త్రిఫల పేరుతో ఉన్న కరక్కాయ, ఉసిరి, తాడి, మారేడు అంతరించిపోతున్న కొన్ని రకాల పండ్ల జాతుల మొక్కలు సిద్ధంగా ఉన్నాయన్నారు. ముఖ్యంగా పాఠశాల ఆవరణలో పెంచుకోవడానికి అనువైన రకాల మొక్కలు పంపిణీ చేస్తున్నారన్నారు. అలాగే నీటి వసతి గల రైతులు పెంచుకోవడానికి మండల కేంద్రంలో ఉన్న బయోడైవర్సిటీ మేనేజ్మెంట్ కమిటీ తీర్మానం మేరకు సరఫరా చేస్తామన్నారు. మొక్కలను సంరక్షించేందుకు ఖర్చు భరిస్తామన్నారు. దీనికి తగిన మార్కెటింగ్ సౌకర్యం కూడా కల్పిస్తామని జానకిరామ్ తెలిపారు.

రహదారి గుంతలమయం



నిండా గోతులతో ఉన్న రెడ్డిపల్లి రోడ్డు

ప్రజాశక్తి-పద్మనాభం : మండలంలోని పద్మనాభం గ్రామ సచివాలయం నుంచి రెడ్డిపల్లి సాదు మఠం వరకు ఉన్న సుమారు మూడు కిలోమీటర్ల రోడ్డు ఐదేళ్లుగా గుంతలతోనే ఉంది. దీంతో వాహనదారులు ప్రయాణానికి ఇబ్బందులు పడుతున్నారు. ఇది రెండు జిల్లాల సరిహద్దులను కలిపే ప్రధాన రోడ్డుగా ఉంది. విశాఖపట్నం జిల్లా సింహాచలం డిపో నుంచి, విజయనగరం జిల్లా కేంద్రం డిపో బస్సులకు ఏక మార్గంగా పూర్వం నుంచి ఉంది. రాజుల పరిపాలనలో కూడా విజయనగరం సామ్రాజ్యం నుంచి సింహాచలం సింహాద్రి అప్పన్న దర్శనానికి గుర్రపు బండ్లపైనా, కాలినడకతో ఈ రహదారిపైనే నడిచి వెళ్లేవారు. ఎంతో చరిత్ర కలిగిన ఈ రహదాని నేడు శిథిలంగా ఉంది. నేలకుండీలు నుంచి పద్మనాభం వరకు, పద్మనాభం నుంచి సాధుమఠం వరకు రాళ్లు తేలి, గోతులమయంగా తయారైంది. వర్షం పడితే రోడ్డుకిరువైపులా బురదమయంగా మారుతోంది. విశాఖపట్నం నుంచి విజయనగరం వెళ్లేందుకు దగ్గరి దారి కావడం, ట్రాఫిక్ కూడా తక్కువగా ఉండటంతో అధికంగా వాహనాలు ఈ రహదారిలో ప్రయాణిస్తాయి. గుంతలు ఏర్పడటంతో వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. మూడు కిలోమీటర్ల మేర రహదారిని వేయాలని స్థానికులు, వాహనదారులు కోరుతున్నారు.

అధ్వాన రోడ్డుకు మరమ్మతులు

రోడ్డుపై గుంతలు పూడ్చి మరమ్మతులు చేస్తున్న కూలీలు

ప్రజాశక్తి- వడ్డాది/ బుచ్చయ్యపేట : బుచ్చయ్యపేట మండలం వడ్డాది బల్క్‌మిల్క్ సెంటర్ వద్ద అధ్వానంగా ఉన్న బిఎన్ రోడ్డులో మరమ్మత్తులు చేస్తున్నారు. చోడవరం నుండి నర్సీపట్నం వెళ్లే రోడ్డులో పెద్ద గోతులు ఏర్పడి వాహనదారులు ఇబ్బంది పడుతున్నారు. ఇటీవల వర్షాలకు ఆయా గోతులు మరింత పెద్దవి కావడంతో వాహనదారులు, ప్రయాణీకులు నరకాన్ని చూశారు. ఈ నేపథ్యంలో ఎమ్మెల్యే కెఎస్‌ఎన్‌ఎస్ రాజు రోడ్డు మరమ్మత్తులకు నిధులు మంజూరు చేయించారు. లక్ష్మీపురం, బొడ్డేరు, వంతెన, వడ్డాది, విజయరామరాజుపేట వద్ద గోతులను లెవెలింగ్ చేయించి మరమ్మత్తులు చేస్తున్నారు. దీంతో వాహన దారులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు

20న ఎల్ఐసి ఏజెంట్ల సమావేశం

ప్రజాశక్తి-.అనకాపల్లి : ఈనెల 20న సిఐటియు అనుబంధ సంస్థ ఎల్ఐసి ఏజెంట్ ఆర్గనైజేషన్ ఆఫ్ ఇండియా జనరల్ బాడీ సమావేశం నిర్వహించనున్నట్టు ఎఒఐ అనకాపల్లి బ్రాంచ్ అధ్యక్షులు సైదు నాయుడు తెలిపారు. స్థానిక నూకాంబిక ఆలయం సమీపంలో సత్య లక్ష్మీ గ్రాండ్స్ ఇన్ కల్యాణ మండపంలో జరిగే సమావేశానికి ప్రతినిధులు, ఎల్ఐసి ఏజెంట్స్ తప్పనిసరిగా హాజరుకావాలని కోరారు.

జాడలేని చినుకు

-కురవని వర్షాలు-ముందుకు సాగని వరిసాగు పనులు
-ఎండుతున్న వరినారు- ఆందోళనలో అన్నదాతలు

ఉపమాకలో ఎండుతున్న వరి ఆకు

ప్రజాశక్తి-నక్కపల్లి: ఈ ఏడాది ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి వర్షాలు సకాలంలో కురవక పోవడంతో ఆరంభంలోనే అన్నదాతను నష్టాల్లోకి నెట్టేసే పరిస్థితులు కనిపిస్తున్నాయి. వర్షాలు సరిగ్గా పడక పోవడంతో ఎండ తీవ్రతకు వరి నారు, అక్కడక్కడ ఉడిసిన వరి చేలు ఎండిపోతున్నాయి. వర్షాలు ముఖం చాటేయడంతో ఉడుపులు సాగక వరి నారు ముదురు పోతుంది. ఆదిలోనే చినుకు జాడ లేకపోవడంతో రైతులు తీవ్ర నిరాశతో కొట్టుమిట్టాడుతున్నారు.

మండలంలోని ఖరీఫ్ సీజన్ సంబంధించి వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతులకు సబ్సిడీపై వరి విత్తనాలను అందచేసారు. జూన్, జూలై నెలల్లో అడప దడపా కురిసిన వర్షాలకు రైతులు ఖరీఫ్ సీజన్‌కు సన్నద్ధమై నారు మడులను సిద్ధం చేసి వరి నారు కోసం వరి విత్తనాలను జల్లారు. అప్పట్లో వర్షాలు కురవడంతో వరి ఆకు సమృద్ధి గానే పెరిగింది.తర్వాత వర్షాలు ముఖం చాటేయడంతో వరి నాట్లు వేసేందుకు అవకాశం లేని ప్రాంతాల్లో చాలా చోట్ల ఆకు ముదిరిపోయింది. కొన్నిచోట్ల ఎండ తీవ్రతకు వరి ఆకు ఎండిపోతుండటంతో వరి ఆకును రక్షించుకునేందుకు రైతులు పడరాని పాట్లు పడుతున్నారు. కొన్ని గ్రామాల్లో రైతులు తమ పొలాల్లో ఉన్న బావుల్లో మోటార్ల సహాయంతో నారుమడులకు నీరు పెట్టి ఆకును రక్షించుకునే పనిలో నిమగ్నమై ఉన్నారు. ఒకపక్క తడుపుతుంటే మరోపక్క ఎండకి వరి ఆకు ఎండిపోతుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

మండలంలో వరి సాధారణ సాగు 4400ఎకరాలు కాగా, ఇప్పటికి 1850 ఎకరాల్లో మాత్రమే రైతులు ఉడుపులు వేశారు. వరుణుడు ముఖం చాటేయడంతో ఉడుపులు జోరు అందుకోలేదు. అడపా దడపా కురిసిన వర్షాలకు మండలంలో బంగారమ్మపేట, గునుపూడి, అమలాపురం, నెల్లిపూడి, ఎన్.నరసాపురం, చందనాడ, చినదొడ్డిగల్లు, దోసలపాడు, ముకుందరాజుపేట, జానకయ్యపేట, దేవవరం, డొంకాడ, గొడిచెర్ల, గుల్లిపాడు, కాగిత, పెద దొడ్డిగల్లు, ఉద్దండపురం, ఉపమాక, వేంపాడు తదితర గ్రామాల్లో రైతులు అష్ట కష్టాలు పడి అరకొరగా వరి నాట్లు వేసారు. అయితే వర్షాలు కురవక పోవడంతో ఉడిసిన మడులు బీటలు బారి వరి నాట్లు ఎండిపోతున్నాయి. దీన్ని రక్షించుకునేందుకు రైతులు పడరాని పాట్లు పడుతున్నారు. వర్షాలు సక్రమంగా లేనందున రైతులు దమ్ములు చేయలేకపోతున్నారు. మందకొడి గా వరి సాగు సాగుతుంది.ప్రస్తుతం అక్కడక్కడ బావుల్లో ఉన్న నీటిని మోటార్లు పెట్టి మడులను తడుపుతూ వరి నాట్లు కొనసాగిస్తున్నారు. ఆరంభంలోనే ఇలా ఉంటే వరి సాగు సాగుతుందా లేదా అన్న మీమాంసంలో రైతులు ఆందోళన చెందుతున్నారు.వర్షాలు సక్రమంగా కురిసి ఉంటే ఈ పాటి కే మండలంలోని అన్ని గ్రామాల్లోనూ ఉడుపులు పూర్తయి వరి చేనుతో పొలాలు పచ్చగా కళకళలాడుతూ కనిపించేవి. కానీ ఇప్పుడు ఆ పరిస్థితి ఎక్కడా కనిపించలేదు. పొలాలన్నీ ఖాళీగా దర్శనమిస్తున్నాయి.గత ఏడాది కూడా వర్షాభావ లోటు కారణంగా వరి సాగు ఆశాజనకంగా లేదు. ఇప్పుడు అదే పరిస్థితి కనిపిస్తుందని రైతులు ఆందోళన చెందుతున్నారు. వరి నాట్లు వేసేందుకు అదును దాటుతోంది.ఇప్పట్లో వర్షం కురిస్తే వరికి ఊపిరినిస్తుంది.ఈ నెలాఖరు వరకు మాత్రమే ఉడుపులు వేసేందుకు అనుకూలం .రైతులు వర్షం కోసం ఎదురుచూపులు చూస్తున్నారు.

గొడిచెర్లలో నీరు లేక బీటలు వారుతున్న వరి పొలం

ఆహారం అందజేస్తున్న సేవా సంఘం సభ్యులు

పేదలకు అన్నదానం

ప్రజాశక్తి-కొత్తకోట:కొత్తకోట గ్రామానికి చెందిన హెల్పింగ్ హ్యాండ్ పర్ ప్యూర్ పీపుల్ సేవా సంఘం ఆధ్వర్యంలో ఆదివారం మూడు వందల మంది వృద్ధులకు, అనాధలకు, బిక్షగాళ్లకు, వికలాంగులకు అన్నదానం నిర్వహించారు. కొత్తకోట నుంచి నర్సీపట్నం వరకు బిఎన్ రోడ్డులో ఆహారాన్ని పంపిణీ చేసారు. కొవ్వూరు, బొడ్డుపల్లి గ్రామాలలో వృద్ధాశ్రమాలలో నిరుపేద వృద్ధులకు ఆహారం అందించారు. ఈ సందర్భంగా సేవా సంఘం అధ్యక్షులు విరోతి ఆనంద్ మాట్లాడుతూ, తమ సంఘం ద్వారా ప్రతి నెల అనాధలకు, వికలాంగులకు, భిక్షాటన చేసే వారి ఆకలి తీర్చడమే లక్ష్యంగా సేవలు అందిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ కొప్పు శ్రీనివాసరావు, కార్యదర్శి జవాది రాజా, సభ్యులు నాగేశ్వరరావు, కొర్ర గణేష్, గుమ్మడి జగదీష్, ఆమిరెడ్డి గణేష్, కోట బాబీ, చిత్రాడ రాజు, బేతా భాస్కర్ రాజు, వెల్లంకి ప్రసాద్, గట్టా ఈశ్వరరావు పాల్గొన్నారు.

స్వాధీనం చేసుకున్న లారీ

ఇసుక వాహనాలు స్వాధీనం

ప్రజాశక్తి-కోటవురట్ల: మండల సరిహద్దు గ్రామమైన పందూరు వరాహనది సమీపం నుండి నిత్యం రాత్రి సమయంలో ఇసుక అక్రమ రవాణా జరుగు తుండటంతో పోలీసులు స్పందించి శనివారం రాత్రి నిఘా ఏర్పాటు చేశారు. ఇందులో భాగంగా పందూరు శివారు ఇందేసమ్మవాకలో రెండు ఇసుక ట్రాక్టర్లను, పందూరు పంచాయతీ పరిధిలో గూడెపులోవ వద్ద ఒక లారీని పట్టుకొని స్థానిక ఏఎస్ఐ గంగరాజు స్టేషన్ కు తరలించారు. పట్టుపడ్డ వాహనాలకు ట్రాక్టర్కు 5000 చొప్పున, లారీకి 10000 జరిమానా విధించారు. ఈ సందర్భంగా ఈఎస్ఐ గంగరాజు మాట్లాడుతూ, అక్రమ ఇసుక రవాణా చేపడితే ఉపేక్షించేది లేదని తెలిపారు.

ఆర్య వైశ్య యువజన సంఘం కార్యవర్గం ఎన్నిక

ప్రజాశక్తి- విశాఖకలెక్టరేట్:పాత నగరంలో ఆర్యవైశ్య యువజన సంఘం 2024 -25 సంవత్సరమునకు గాను ఏకగ్రీవంగా ఎన్నికైన నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం ఆదివారం వాసవి భవన్‌లో జరిగింది. సంఘం ప్రస్తుత అధ్యక్షులు నల్లూరి నూకరాజు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో నూతన కార్యవర్గం ఎన్నికైంది. అధ్యక్షుడిగా దుర్గా సోమేశ్వర రావు, కార్యదర్శిగా కె.రామారావు (రాంబాబు), కోశాధికారిగా సాంబమూర్తి, ఉపాధ్యక్షులుగా పాలూరి ప్రసాద్, కట్టమూరి ప్రసన్న, తదితరులు ప్రమాణ స్వీకారం చేశారు.

కార్మికులకు వేతనాలు చెల్లించండి

ప్రజాశక్తి-రోలుగుంట:పాఠశాలల్లో పని చేస్తున్న పారిశుధ్య కార్మికులు, వాచ్‌మేన్‌లకు జీతాలు చెల్లించాలని సీఐటీయు మండల నాయకులు ఈరెల్లి చిరంజీవి డిమాండ్ చేశారు. రోలుగుంటలో ఆదివారం మండలంలో పని చేస్తున్న పారిశుధ్య కార్మికులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కార్మికులకి పెండింగ్‌లో ఉన్న వేతనాలు విడుదల చేయాలని, ప్రతీ నెల వేతనాలు ఇచ్చేలాగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పాఠశాల పారిశుధ్య కార్మికులకు, వాచ్‌మేన్‌లను ప్రభుత్వం ప్రభుత్వం ఉద్యోగులుగా గుర్తించాలని, వారికి గుర్తింపు కార్డులు ఇవ్వాలన్నారు. యూనిఫారం, భీమా సౌకర్యం కల్పించాలని, పని ఒత్తిడి తగ్గించి యాప్‌లను రద్దు చేసి, సెలవులు కూడా ప్రకటించాలని ఆయన కోరారు.

నినాదాలు చేస్తున్న కార్మికులు, నాయకులు

పర్యాటక కేంద్రాలు కిటకిట

ప్రజాశక్తి -అనంతగిరి:గత రెండు నెలలుగా వెలవెల బోయిన ప్రముఖ పర్యాటక కేంద్రాలు ఆదివారం కిటకిటలాడాయి. బొర్రా గుహాలు, తాడిగుడ, కటికి, చిటంపాడు జలపాతలతో పాటు మర్దగుడ సాపరాయి, డమ్ముకు, సుంకరమెట్ట యూ పాయింట్‌లు పర్యాటకులతో కళకళలాడాయి.

గుహలను తిలకిస్తున్న పర్యాటకులు

వర్షాలు తగ్గుముఖం పట్టడం, శని, ఆదివారాలు సెలవు దినాలు కావడంతో ఆ ప్రాంతమంతా పర్యాటకులతో కిటకిటలాడాయి. విదేశీ, ఇతర ప్రాంతాలకు చెందిన పర్యాటకులు వేలాది మంది తరలి వచ్చారు. బొర్రా గుహల్లో విద్యుత్ కాంతాలను ఆశ్వాదించారు.అక్కడ పని చేస్తున్న గైడ్స్, సిబ్బందిలు పర్యాటకులకు వివరించారు. జలపాతాల్లో పిల్లాపాపలతో స్నానాలు చేస్తూ కేరింతలు కొట్టారు. ఘాట్ రోడ్డు. యు పాయింట్‌లలో సెల్ఫీలు దిగుతూ సందడి చేశారు. మర్దగుడ, బీసుపురం, సుంకరమట్ట, కాఫీ ప్లాంటేషన్ మెయిన్ రోడ్డు ఇరు వైపులలా ఉన్న స్వచ్ఛమైన కాపీ పౌడర్, ఇతర వస్తువులు కొనుగోలు చేశారు. అరకు ట్రైబుల్ మ్యూజియం, పద్మాపురం గార్డెన్, డుంమిరిగుడ, సాపరాయి వంటి ప్రాంతాలను తిలకిస్తూ సందడి చేశారు.

స్కూల్ కమిటీ చైర్మన్‌లకు సన్మానం

నాతవరంలో ఎన్నికైన కమిటీ సభ్యులు

ప్రజాశక్తి -నక్కపల్లి:మండలంలోని పలు పాఠశాలల స్కూల్ కమిటీ చైర్మన్‌లను ఆదివారం తెలుగుదేశం పార్టీ మండల శాఖ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్ సన్మానించారు. నక్కపల్లిలో వెంకటేష్‌ను నూతనంగా ఎన్నికైన స్కూల్ కమిటీ చైర్మన్‌లు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ మేరకు వెంకటేష్ వారిని అభినందించి, శాలువాతో సత్కరించారు. స్కూల్ కమిటీ చైర్మన్‌లు పాఠశాలల అభివృద్ధికి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు పాల్గొన్నారు.

పాఠశాల యాజమాన్య కమిటీ ఎన్నికలు

నాతవరం: నాతవరం మండలం బొడ్డుపల్లి ఏపీ రెసిడెన్షియల్ స్కూల్‌కి చమ్మచింత గ్రామానికి చెందిన చిక్కాల సత్తిబాబు చైర్మన్‌గా ఎన్నికయ్యారు. చైర్మన్ గా ఎన్నికైన సత్తిబాబు మాట్లాడుతూ, పాఠశాల అభివృద్ధికి పాటుపడతానని చెప్పారు. పాఠశాల విద్యార్థులకు ఎటువంటి అసౌకర్యం కలిగినా తక్షణమే తీర్చడానికి కృషి చేస్తానన్నారు.

చైర్మన్‌లను సన్మానిస్తున్న వెంకటేష్

అకృత్యంపై ఆగ్రహం

-జూనియర్ వైద్యురాలిపై హత్యాచారాన్ని ఖండిస్తూ కొనసాగిన నిరసనలు

శీలానగర్‌లో నిరసన చేపడుతున్న ఐద్వా, సిఐటియు నేతలు

జూనియర్ వైద్యురాలిపై హత్యాచారాన్ని ఖండిస్తూ విశాఖ, అనకాపల్లిలో జిల్లాలో నిరసనలు కొనసాగాయి. నిందితులున కఠినంగా శిక్షించాలని నినాదాలు చేశారు.

ప్రజాశక్తి- విలేకర్ల బృందం:

విశాఖ కలెక్టరేట్ : కొల్‌కతాలోని జూనియర్ వైద్యురాలిపై హత్యాచారానికి పాల్పడిన నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ ఆదివారం ఆంధ్ర మెడికల్ కళాశాల ఎదుట జూనియర్ డాక్టర్లు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా జూనియర్ డాక్టర్ల అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ టి.పృథ్వీరాజ్, కార్యదర్శి డాక్టర్ వై.రాజవివేక్ మాట్లాడుతూ వైద్యులు పెద్ద ఎత్తున దేశవ్యాప్తంగా చేపట్టిన ఆందోళనల ఫలితంగా ఇటువంటి అకృత్యాలు మళ్లీ చోటు చేసుకోకుండా అన్ని రాష్ట్రాలు తగు చర్యలు చేపట్టాలని కేంద్రం ఆదేశించడం హర్షించదగిన విషయమన్నారు. అయితే, విధి నిర్వహణలో ఉన్న వైద్యులుపై జరుగుతున్న దాడులను అరికట్టడం కోసం సెంట్రల్ హెల్త్ కేర్ ప్రొటెక్షన్ యాక్ట్ అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో అసోసియేషన్ ఉపాధ్యక్షులు డాక్టర్ ఎం ప్రియాకృష్ణవేణి, డాక్టర్ ఊహ రాపేటి, డాక్టర్ ఎన్.జగదీశ్వరరావు, డాక్టర్ కె.సంయుక్త, డాక్టర్ సి.శ్రీ నాగకిరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా ఆర్‌కె బీచ్ రోడ్డులో భారీ ర్యాలీ నిర్వహించారు. అకృత్య ఘటనను ఖండిస్తూ పెద్దపెట్టున నినాదాలు చేశారు.

విచారణ జరపాలి : భారత నాస్తిక సమాజం

హత్యాచార నిందితులను కఠినంగా శిక్షించాలని భారత నాస్తిక సమాజం కేంద్ర కమిటీ సభ్యులు టి.శ్రీరామ్మూర్తి, జె.రవి ఓ ప్రకటనలో డిమాండ్ చేశారు. ఈ కేసు విషయంలో సుప్రీంకోర్టు న్యాయమూర్తితో విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు.

కొవ్వొత్తులతో ర్యాలీ

గాజువాక : జివిఎంసి 69వ వార్డు పరిధి శీలానగర్‌లో ఐద్వా, సిఐటియు ఆధ్వర్యాన కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా కార్యదర్శి వై.సత్యవతి, నాయకులు జి.మణి, శ్రీదేవి, మాధురి, దేవుడమ్మ, పుష్ప, సిఐటియు నాయకులు ఎస్.జగన్నాథరావు, స్థానికులు పాల్గొన్నారు.

ములగాడ : జివిఎంసి 59వ వార్డు పరిధి నెహ్రూనగర్‌లో ఐద్వా ఆధ్వర్యాన కొవ్వొత్తులతో నిరసన ప్రదర్శన చేశారు. ఈ కార్యక్రమంలో ఐద్వా మల్కాపురం జోన్ కార్యదర్శి ఆర్.విమల, నాయకులు కె.లక్ష్మీదేవి, జ్యోతి, సీతమ్మ, కనకమ్మ, బేబి, విజయ, చంద్రమ్మ, గుర్రమ్మ, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

వడ్డాది : కలకత్తాలో ట్రైనీ మహిళా డాక్టర్‌పై హత్యాచార చేసిన వారిని కఠినంగా శిక్షించాలని టిడిపి వడ్డాది టౌన్ అధ్యక్షులు దొండ నరేష్ డిమాండ్ చేశారు. కోల్‌కత్తా ఘటనకు నిరసనగా వడ్డాది నాలుగు రోడ్ల కూడలిలో వడ్డాది వైద్యులు, స్థానిక యువకులు కొవ్వొత్తులతో నిరసన ర్యాలీ నిర్వహించారు. మాడుగుల రోడ్డు నుంచి నాలుగు రోడ్ల కూడలి వరకు శాంతి ర్యాలీ కొనసాగించారు. మహిళా డాక్టర్లకు భద్రత కల్పించాలని, కోల్‌కతా హత్యాచార ఘటనలో దోషులను కఠినంగా శిక్షించాలంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దేశంలో మహిళలపై అఘాయిత్యాల కట్టడికి ఎన్ని చట్టాలు చేస్తున్నా, ఇటువంటి ఘటనలు పునరావృతం కావడం దురదృష్టకరమన్నారు. డాక్టర్లు ఆది ప్రసన్న, మౌనిక, మౌబెన్నాబత్తుల పెంటబాబు పాల్గొన్నారు

వడ్డాదిలో నిరసన చేపడుతున్న వైద్యులు, సిబ్బంది

నర్సీపట్నంలో మాట్లాడుతున్న మౌనిక

నర్సీపట్నం టౌన్:కోల్‌కత్తాలోని వైద్యురాలిని హత్యాచారం చేసిన సంఘటనలో దోషులను కఠినంగా శిక్షించాలని రెల్లి మహిళ హక్కుల సాధన కమిటీ విద్యార్థి విభాగం ఉమ్మడి విశాఖ జిల్లా అధ్యక్షురాలు యర్రంశెట్టి మౌనిక డిమాండ్ చేశారు. ఆదివారం ఆమె చెట్టుపల్లిలో మాట్లాడుతూ, ఈ అత్యాచార దోషులకు ఉరిశిక్ష సరైన శిక్ష అన్నారు. కఠిన చట్టాలు అమలు చేయకపోవడం తోనే ఇటువంటి ఘటనలు పునరావృతం అవుతున్నాయన్నారు. ప్రతి రోజూ ఎక్కడో ఒకచోట మహిళలపై హత్యాచారాలు జరుగుతూనే ఉన్నాయన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చట్టాలను కఠినంగా అమలు చేసి ఉంటే ఈ పరిస్థితి ఉండేది కాదన్నారు. ఇటువంటి సంఘటనలు జరిగినప్పుడు మాత్రమే ప్రభుత్వాలు తూతూ మంత్రంగా స్పందిస్తున్నాయి తప్ప కఠినంగా చట్టాలు అమలు చేయడం లేదని తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళ నాయకురాలు వరలక్ష్మి, అమ్మాజీ, రత్నం, దుర్గా లక్ష్మీలు పాల్గొన్నారు.

అనకాపల్లి : కలకత్తా ఆర్‌జె కార్ మెడికల్ కాలేజీ, హాస్పిటల్ ట్రైనీ డాక్టర్‌పై హత్యాచార ఘటనలో నిందితులను తక్షణమే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని సిపిఐ అనకాపల్లి జిల్లా సహాయ కార్యదర్శి రాజాన దొరబాబు డిమాండ్ చేశారు. అనకాపల్లి జిల్లా కేంద్రంలో కొల్‌కత్తా దుర్ఘటనకు నిరసనగా ర్యాలీ నిర్వహించారు. నెహ్రూ చౌక్ జంక్షన్ లో బుద్ధుడు విగ్రహం వద్ద నిరసన చేపట్టారు. కార్యక్రమంలో వీరాచారి, సత్యనారాయణ, పోతురాజు, రామారావు, బాబ్జి హరీష్, రమణ, సతీష్ పాల్గొన్నారు.

ఆకట్టుకున్న రాఖీ అక్షర ఆకృతి

సూక్ష్మ కళాకారుని ప్రతిభ

-చెక్కతో రాఖీ ప్రతిరూపం

ప్రజాశక్తి-నక్కపల్లి:మండలంలోని చినదొడ్డుగల్లు గ్రామానికి చెందిన సూక్ష్మ కళాకారుడు, కార్పెంటర్ దార్ల రవి సోమవారం నాడు రాఖీ పౌర్ణమి సందర్భంగా తన సూక్ష్మ కళతో సోదరీమణులకు శుభాకాంక్షలు తెలిపాడు. చెక్కతో రాఖీ అక్షరమాలలో రాఖీ, స్వీట్స్, దీపం, గిఫ్ట్ లను చెక్కి తన సూక్ష్మ కళను ప్రదర్శించాడు.

చదువుతున్న విద్యార్థులు

గ్రంథాలయంలో 'చదవడం మాకిష్టం'

ప్రజాశక్తి-గొలుగొండ:గొలుగొండ శాఖ గ్రంథాలయంలో గ్రంథాలయాధికారి రాజుబాబు ఆధ్వర్యంలో ఆదివారం చదవడం మాకు ఇష్టం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులతో బుక్ రీడింగ్, స్టోరీ టెల్లింగ్ నిర్వహించారు. గ్రంథాలయాధికారి మట్లాడుతూ, విద్యార్థులు పుస్తకాలు చదవడం అలవాటు చేసుకోవాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో పది మంది విద్యార్థులు పాల్గొన్నారు.

నర్సీపట్నం రూరల్ సిఐ హరి బదిలీ

ప్రజాశక్తి-నర్సీపట్నం టౌన్:నర్సీపట్నం రూరల్ సీఐ బి.హరి మన్యం పార్వతీపురం జిల్లాకు బదిలీ అయ్యారు. ఆయన సంవత్సరం క్రితం సీఐగా బాధ్యతలు స్వీకరించారు. అనేక కీలకమైన కేసులను పరిష్కరించారు. ఐదు పోలీస్ స్టేషన్ల పరిధిలో ఎన్నికలను బాధ్యతాయుతంగా నిర్వర్తించి ఉన్నతాధికారుల ప్రసంశలు అందుకున్నారు.

గీతాలు ఆలపిస్తున్న కళాకారులు

అలరించిన సినీ సంగీత విభావరి

ప్రజాశక్తి-విశాఖ కలెక్టరేట్:స్వర మాలిక సంగీత సంస్థ అధ్యక్షులు గిన్నె ఆంజనేయ రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం సాయంత్రం అల్లూరి విజ్ఞాన కేంద్రంలో నా మదిలో నేనే ఉంటే పేరుతో నిర్వహించిన సినీ సంగీత విభావరి ఆద్యంతం అలరించింది.తొలుత స్టేట్ సోషల్ మీడియా చైర్మన్ సన్ మూర్తి, కళాకారుల సంఘం కార్యదర్శి చెన్నా తిరుమలరావు, రంగారావుతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. గాయకులు కృష్ణం రాజు, పోతురాజు శ్రీనివాస్, ఎవిఎన్ రెడ్డి, శైలజ, గుణశ్రీ, పూర్ణిమ, మాధురి, సుజాత, సావిత్రి, నర్సింగ్, రాంబాబు, అప్పారావులు ప్రజాదరణ పొందిన చిత్ర గీతాలు ఆలపించారు. కీబోర్డ్ సోమేశ్, తబలా ధనుంజయ్, అప్పల రాజు, ప్యాడ్స్ బాబ్జి చక్కని సంగీతాన్ని అందించగా లక్ష్మీ స్వరూప వ్యాఖ్యాత గా వ్యవహరించారు.

కేరళ వరద బాధితులకు ..

సిఐటియు విశాఖ జిల్లా కమిటీ రూ.2.50 లక్షలు విరాళం

ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్ : కేరళ రాష్ట్రంలోని వయనాడ్ వరద బాధితుల సహాయ నిధికి సిఐటియు విశాఖ జిల్లా కమిటీ రూ.2 లక్షలా 50 వేలును విరాళంగా అందజేసింది. సిఐటియు అఖిల భారత అధ్యక్షురాలు డాక్టర్ కె.హేమలత, రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎవి.నాగేశ్వరరావు, సిహెచ్. నర్సింగరావు లకు ఈ మేరకు విరాళ చెక్కును అందజేసినట్టు సంఘం విశాఖ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్‌కెఎస్‌వి.కుమార్ తెలిపారు.

విరాళ చెక్కు అందజేస్తున్న సిఐటియు విశాఖ జిల్లా నాయకులు

హైకోర్టు న్యాయమూర్తిని కలిసిన కలెక్టర్, సిపి

ప్రజాశక్తి-విశాఖకలెక్టరేట్:జిల్లా పర్యటన నిమిత్తం ఆదివారం విశాఖపట్నం విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తి రవినాథ్ తిల్హారితో జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్, పోలీస్ కమిషనర్ శంఖబ్రత్ భాగ్చీ మర్యాద పూర్వకంగా భేటీ అయ్యారు. స్థానిక గ్రీన్ పార్కు హెూటల్లో ఆయన్ని కలిసి పుష్పగుచ్ఛం అందజేసి ఆత్మీయ స్వాగతం పలికారు. అంతక ముందు విశాఖపట్నం జిల్లా కోర్టు ప్రధాన న్యాయమూర్తి ఆలపాటి గిరిధర్ హైకోర్టు న్యాయమూర్తిని కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా వారంతా హైకోర్టు న్యాయమూర్తితో కాసేపు ఆత్మీయంగా మాట్లాడారు.

పుష్పగుచ్ఛాన్ని ఇస్తున్న కలెక్టర్, సిపి

కంచర్లను సత్కరిస్తున్న ప్రతినిధులు

మెగా స్టార్ బయోపిక్ నిర్మిస్తా

చిరంజీవి జన్మదిన వేడుకల్లో నిర్మాత అచ్యుతరావు

ప్రజాశక్తి- విశాఖ కలెక్టరేట్:పద్మ విభూషణ్ డాక్టర్ చిరంజీవి జీవిత చరిత్ర ఆధారంగా మెగా స్టార్ బయోపిక్ నిర్మిస్తానని సినీ నిర్మాత, ఉపకార్ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ కంచర్ల అచ్యుతరావు తెలిపారు. అల్లూరి విజ్ఞాన కేంద్రంలో డాక్టర్ చిరంజీవి కళా పరిషత్ నిర్వహించిన చిరంజీవి జన్మదిన వేడుకల్లో కంచర్ల ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడారు. నేటి తరం నటులకు చిరంజీవి ఆదర్శప్రాయులన్నారు. 32 వ వార్డు కార్పొరేటర్ కందుల నాగరాజు మాట్లాడుతూ, ఉపకార్ ట్రస్ట్ ద్వారా ఎన్నో సేవా కార్యమాలు చేస్తున్న కంచర్లను అభినందించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన పాటలు, నృత్యాలు, జానపద కళా రూపాలు ప్రేక్షకుల్ని ఉర్రూత లూగించాయి. అనంతరం కంచర్లను అతిధులు, కళా సంస్థల ప్రతినిధులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గంటి మురళీ, కొణతాల రాజు, చెన్నా తిరుమలరావు, ఉపకార్ కన్వీనర్ సుధీర్, కె.లోకేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.